సూర్య
www.suryaa.com
ఆదివారం
15.12.2024





# భారతావని ముద్దుబిడ్డ ఉక్కుమనిషి పటేల్

## ఛైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
**ఛైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

**భారత దేశం నదులకు పుట్టినిల్లు. నదిని మన దేశంలో నదీమ తల్లిగా పూజిస్తారు. దేశవ్యాప్తంగా నదులు, వాటి ఉపనదులతో కలిపి 400కు పైగా ప్రవహిస్తున్నాయి. ఒక్కో నదికి ఒక్కో ప్రత్యేకతతో పాటు ఓ చరిత్ర కూడా ఉంది. అటువంటి ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని . రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారంటారు నిజమేనా?**

**పులవర్తి శ్రీనివాసులు, కడప**

మీరన్నది నిజమే శ్రీనివాస్‌గారు అది గోల్డెన్ రివర్.. స్వర్ణరేఖ నది.. జార ండ్ రాజధాని రాంచీకి సమీపంలో పుట్టి.. జార ండ్‌లో ప్రవహిస్తుంది. ఈ నది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ముఖ్యమైన ఆదాయ వనరు. ఇక్కడి ప్రజలు ప్రతిరోజూ నది ఒడ్డుకు వెళ్లి నీటిని ఫిల్టర్ చేసి బంగారం సేకరించుకుంటారు. స్వర్ణ రేఖ నది మూలం జార ండ్ రాజధాని రాంచీ నుండి 16 కి.మీ. దూరంగా ఉంది. ఈ నది జార ండ్‌లో పుట్టి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నదికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, జార ండ్ నుండి ప్రవహించిన ఈ నది మరే ఇతర నదిలో కలవకుండా నేరుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది మొత్తం పొడవు 474 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఒరిస్సా దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. వందేళ్ల తర్వాత కూడా ఈ నదిలో బంగారం ఎందుకు ప్రవహిస్తుందో శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఈ నదిలోని బంగారం ఎక్కడి నుండి వస్తుందనేది మిస్టరీగానే మిగిలిందని చెబుతున్నారు. ఈ నది రాళ్లల్లోంచి ప్రవహిస్తుందని, అందుకే బంగారు రేణువులు అందులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి ధృవీకరణ లేదు.


**ఒక బ్యాంకులో ఎన్ని సేవింగ్స్ అకౌంట్స్ ఉండొచ్చు? ఎవరికైనా ఒక బ్యాంకులో ఒకటే సేవింగ్స్ అకౌంట్ ఉంటుంది కదా? కాని రెండు అంతకంటే ఎక్కువ అకౌంట్స్ మెయింటెయిన్ చేయొచ్చి ఇలా ఎక్కువ అకౌంట్స్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఇక్కడ క్లియర్ గా వివరించండి సార్...**

**-శ్రీపండితారాధ్యుల నాగమణి, హైదరాబాద్**

అవును నాగమణిగారూ... ఉద్యోగాలు, వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరికీ బ్యాంకుల్లో సేవింగ్స్ అకౌంట్స్ ఉంటాయి. పెద్ద స్థాయిలో బిజినెస్ చేసే వారు కరెంట్ అకౌంట్స్ ని కూడా మెయింటెయిన్ చేస్తారు. ఇవి రెగ్యులర్ లావాదేవీలకు ఎక్కువగా ఉపయోగపడతాయి. అయితే సేవింగ్స్ అకౌంట్స్ ఫిక్సడ్ ఆదాయం నిల్వ చేసుకోవడానికి ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఈ అకౌంట్ లో ఉండే అమౌంట్ ను డెబిట్ కార్డ్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా సులభంగా విత్ డ్రా చేసుకోవచ్చు. ఇలాంటి సేవింగ్స్ అకౌంట్ ని ఎవరైనా ఒకటే మెయింటెయిన్ చేస్తారు. జనరల్ గా వేర్వేరు బ్యాంకుల్లో సేవింగ్స్ అకౌంట్స్ ఉంటాయి. ఇది సాధారణం. అయితే చాలా మంది వారి అవసరాలను తీర్చడానికి రెండు ఖాతాలను కూడా తెరుస్తారు. ఇలా ఒకే బ్యాంకులో రెండు సేవింగ్స్ ఖాతాలను కలిగి ఉండటం వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి వివరంగా తెలుసుకుందాం. మీరు ఒక బ్యాంకులో రెండు, మూడు సేవింగ్స్ అకౌంట్స్ ని కూడా నిర్వహించవచ్చు. చాలా బ్యాంకులు అకౌంట్స్ మెయింటెయిన్ చేయడానికి లిమిట్ పెట్టవు. అయితే కొందరు వ్యక్తులు వివిధ ప్రయోజనాల కోసం అనేక ఖాతాలను ఓపెన్ చేస్తుంటారు. ఎక్కువ సేవింగ్స్ అకౌంట్స్ వల్ల ప్రయోజనాలు ఏంటంటే.... రోజువారీ ఖర్చులకు, పిల్లల చదువులకు, వ్యాపార లావాదేవీలకు ఇలా డబ్బులను వేరు వేరు అకౌంట్స్ లో వేసుకోవడం వల్ల క్లారిటీ ఉంటుంది. ఎక్కువ అకౌంట్స్ ఉండటం వల్ల వివిధ రకాల వడ్డీ రేట్లు పొందడానికి వీలుంటుంది. అంతేకాకుండా ప్రభుత్వాలు ఇచ్చే వివిధ పథకాలను కూడా ఉపయోగించుకోవచ్చు ఒక అకౌంట్ లో సమస్య వచ్చినప్పుడు రెండో అకౌంట్ ను ఉపయోగించుకోవచ్చు. ఎక్కువ అకౌంట్స్ వల్ల నష్టాలు కూడా ఉన్నాయి తెలుసుకోండి. సాధారణంగా రెండు ఖాతాలను మెయింటెయిన్ చేయడం కష్టంగా ఉంటుంది. బ్యాలెన్స్‌లు, లావాదేవీలు, స్టేట్‌మెంట్‌లను ట్రాక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకపోతే బ్యాంకులు ఫైన్ లు వేస్తాయి. ఇవి సరిగా చూసుకోకపోతే ఫైన్లు కడుతూ ఎక్కువ డబ్బులు పోగొట్టుకోవాల్సి వస్తుంది. అందువల్ల మీకు అవసరం అనుకుంటేనే రెండు, మూడు అకౌంట్స్ తీసుకోండి. లేకపోతే వాటిని మెయింటెయిన్ చేయడం కష్టంగా మారి ఫైన్లు కడుతూ ఉండాల్సి ఉంటుంది.

## లెజెండ్

# మారిషస్ జాతిపితగా శివసాగర్ రాంగులామ్



భారత దేశంలో జన్మించి, మారిషస్ వలస వెళ్లి, ఆ దేశ స్వాతంత్ర్య సమరార్జన లో ప్రధాన భూమిక పోషించి, మారిషస్ తొలి ప్రధాన మంత్రిగా, మారిషస్ జాతిపితగా అరుదైన గౌరవం దక్కించుకున్న గొప్ప వ్యక్తి శివసాగర్ రాంగులామ్ (1900%-1985). మారిషస్ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రముఖ నాయకుడు, మారిషస్ తొలి ప్రధాన మంత్రి, మానవతావాది. బ్రిటిష్ వలస పాలన నుంచి మారిషస్‌ను విముక్తి చేయడంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో విశిష్టం. ప్రజా హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన, దేశాన్ని సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతికంగా అభివృద్ధి దిశగా నడిపించారు.

అందువల్ల ఆయనను "మారిషస్ జాతిపిత"గా గౌరవిస్తారు.

**: తొలినాళ్ల జీవితం :** శివసాగర్ రాంగులామ్సెప్టెంబర్ 18, 1900న ఉత్తర ప్రదేశ్‌లోని హరిగావ్‌లో జన్మించారు. ఆయన తండ్రి మోహిత్ రాంగులామ్ బ్రిటిష్ పాలనలో పని చేయడానికి మారిషస్‌కు వలస వెళ్లారు. మారిషస్‌లో తన కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, వ్యవస్థాపక సమానత్వం లేమి శివసాగర్ రాంగులామ్‌ను సామాజిక న్యాయంపై మక్కువ కలిగించేలా చేశాయి. విద్యార్థి దశలోనే ఆయనలో ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యం పెరిగింది. లండన్‌కు వెళ్లి న్యాయవిద్యను పూర్తి చేసి, బారిస్టర్‌గా పదవిని సంపాదించారు. ఈ దశలో ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమం నుంచి కూడా ప్రేరణ పొందారు.

**రాజకీయ ప్రస్థానం** శివసాగర్ రాంగులామ్ 1935లో మారిషస్‌కు తిరిగి వచ్చి సామాజిక సమస్యలను ఎదుర్కొనే ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయనకు న్యాయవాది మాత్రమే కాక, ప్రజల హక్కుల రక్షకుడిగా మంచి పేరు వచ్చింది.

**లేబర్ పార్టీ స్థాపన:** 1936లో శివసాగర్ రాంగులామ్ లేబర్ పార్టీకి ప్రాథమిక స్థాపకులలో ఒకరిగా పనిచేశారు. ఈ పార్టీ మారిషస్‌లో రైతులు, వలస కూలీల హక్కులను రక్షించేందుకు నడిచింది.

**సమానత్వం కోసం పోరాటం:** బ్రిటిష్ పాలన కింద స్థానికులు అనుభవించిన సామాజిక అసమానతలను తొలగించడానికి ఆయన కృషి చేశారు. కుల, మత వివక్షను తగ్గించి, ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే దిశగా పని చేశారు.

**స్వాతంత్ర్య పోరాటం:** 1940ల నుంచి స్వాతంత్ర్యం కోసం నిరంతర కృషి చేశారు. బ్రిటిష్ ప్రభుత్వంతో హింసాహీన మార్గంలో చర్చలు జరిపి 1968లో స్వాతంత్ర్యాన్ని సాధించారు.

**మారిషస్ స్వాతంత్ర్యం :** 1968 మార్చి 12న మారిషస్ బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందింది. ఈ చారిత్రాత్మక ఘట్టంలో శివసాగర్ రాంగులామ్ ప్రధాన పాత్ర పోషించారు. ఆయన మారిషస్ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు.

**పాలనలో ప్రధాన మార్పులు:** విద్యా రంగం అభివృద్ధి...ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చారు.

పిల్లలందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించారు. ఆర్థిక ప్రగతి...చక్కెర మరియు పర్యాటక పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. దేశంలో ఆర్థిక స్థిరత్వం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారు.

సామాజిక సమానత్వం...

వివిధ మతాల, భాషల ప్రజల మధ్య సమన్వయం సృష్టించి, దేశంలో సామాజిక సౌహార్ద్రాన్ని నెలకొల్పారు.

**ఆలోచన ధోరణులు...** శివసాగర్ రాంగులామ్ ప్రజల సంక్షేమానికి తమ జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకు ప్రజాస్వామ్య పద్ధతులు, హింసాహీన ఉద్యమాలపై గాఢమైన నమ్మకం.

**సమానత్వం...** హిందూ, ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మతాల ప్రజలు ఒకే కుటుంబంగా ఉండేందుకు కృషి చేశారు.

**ఆర్థిక వ్యవస్థ బలోపేతం...** విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచేందుకు దృష్టి పెట్టారు.

**హిందీ భాషా ప్రోత్సాహం...**ారతీయ మూలాలను కలిగి ఉన్న ప్రజల సంస్కృతి, భాషను కాపాడేందుకు పని చేశారు.

**గౌరవాలు, గుర్తింపులు :** నైట్ హుడ్...బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు "నైట్ గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ మైఖేల్ అండ్ సెయింట్ జార్జ్" బిరుదు ఇచ్చింది. శివసాగర్ రాంగులామ్ అంతర్జాతీయ విమానాశ్రయం...మారిషస్‌లోని ప్రధాన విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టి గౌరవించారు. మారిషస్ ప్రజలు ఆయన సేవలకు గుర్తుగా అనేక జాతీయ పురస్కారాలను అందించారు.మారిషస్ గవర్నర్ జనరల్ గా ఉండగా 1985 డిసెంబరు 15న అధికారిక నివాసంలోనే మరణించిన శివసాగర్ రాంగులామ్ మారిషస్ చరిత్రలో ఒక అజరామరమైన నాయకుడు. దేశానికి స్వాతంత్ర్యం అందించడమే కాక, ప్రజల సమగ్ర అభివృద్ధికి కృషి చేశారు. ఆయన చూపిన మార్గాలు మారిషస్ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. "మారిషస్ జాతిపిత"గా ఆయనకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

## నవ కవిత్వం


### నిదుర పోరా నా కన్నబాబు!



నిదుర పోరా, నా బాబు,
నీ తల్లి పాడుతుంటే పాట,
మేఘాలే ఎగిసిపోతే,
చిరుగాలికే ఊగే నీ ముంగురులు.
మధురమైన సంగీతం,
ముద్దుగా  తల్లి ఒడిలో ,
కడలిలో సాగిపోనిద్ర,
పిట్ట పాడే జోల పాట.
నీమనసు ప్రశాంతంగా
తేలిపోతోంది,
మబ్బుల మార్గంలో,
చందమామ వెలుగునిచ్చేలా,
స్వప్నల్లో సంతోషం,
నిద్రలోకానికి చేరిపో,
బంగారపు పట్టు పక్కగా,
తనివితీరా మీ అమ్మ ఒడిలో,
నిదుర పోరా, నా కన్నబాబు!

**– కృష్ణ సి.వి.ఆర్. 7981335671**

## లేఖలు




**ముఖచిత్ర కథనం** కాలం చెల్లిన వాహనాలకు సంబంధించిన సంపూర్ణ వివరాలు అందించడంతో పాటు ఈవీల గురించి విపులీకరిస్తూ, వాహన దారులను వాహనాల జీవన క్రమాన్ని తెలుపుతూ అప్రమత్తం చేస్తూ కొనసాగిన వ్యాసం బాగుంది. రచయిత కు ధన్యవాదాలు. ంప్రత్యేక కథనాన్ని ఆదివారం అ న ు బ ం ధ ం లో ప్రచురించడం బాగుంది. అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నాము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## నడక - నడత



చలనానికి మూలమైన నడక
గమ్యాన్ని చేర్చే పయనం
జీవనానికి గుర్తింపైన నడత
జీవితాన్ని మలిచే ప్రవర్తనం

క్రమం తప్పని నడక
నిలకడైన ఆరోగ్యానికి సూచిక
క్రమశిక్షణ తప్పని నడత
సత్ప్రవర్తనకు ప్రతీక

చక్కని దారులవెంట నడిస్తే
సాగుతుంది పయనం హాయిగా
మంచి నడతతో జీవితాన్ని కొనసాగిస్తే
గడుస్తుంది బతుకు ఉన్నతంగా

నడిచే నడక ఇష్టమైనపుడు
ఏ దారైనా అవరోధం కాదు
సాగించే నడత సక్రమమైనపుడు
ఏ సమస్యయినా కష్టం కాదు


బుడిబుడి అడుగులతో
మొదలయ్యే నడక
జీవితాంతం సాగే జీవన ప్రక్రియ
చిరుచిరు విలువలతో
మొదలయ్యే నడత
జీవన సౌశీల్యాన్ని పెంచే ప్రవర్తనాక్రియ


నడకైనా నడతైనా
మార్గమేదైనా గమ్యమొక్కటే
ఆశయమైనా ఆకాంక్షైనా
చర్యలేమైనా లక్ష్యమొక్కటే

వయోభేదాలు లేక
నడకను సాగిస్తుంటే
నీవెప్పుడూ నిత్య ఆరోగ్యవంతుడవే!
దుష్కర్మలు లేక
నడతను ఆచరిస్తుంటే
నీవెప్పుడూ నిత్య సజ్జనుడవే!!

**–పి.వి.ప్రసాద్**
**9440176824**

నారు






సూర్య బుడత

బాలల కథ

# పెంపుడు ప్రాణుల మేలు



నరసింహపురంలోని శరభయ్య ఒక రోజు సంత నుండి ఒక కోడిని పెంచుకుందామని ఇంటికి తీసుకొని వచ్చాడు. ఆ కోడిని దొంగిలించుట కొరకై ఒక దొంగ శరభయ్యను రహస్యంగా వెంబడించాడు. ఆ దొంగ ఇంటికి రాగానే శరభయ్య పెంపుడు కుక్క అతనిని చూసి భౌ,భౌ మని మొరిగింది. ఆ దొంగ పారిపోయాడు. అది చూసి శరభయ్య కొడుకు రాము ఆ దొంగను గమనింపక కొత్త కోడిని చూసే తమ కుక్క మొరిగినదనుకొని "ఇది మన కోడియే" అని ఆ కుక్కను సముదాయించాడు . ఆ తర్వాత అది మొరగడం ఆపేసింది .


ఆ తర్వాత కొన్ని రోజులకు శరభయ్య ఒక మేకను సంత నుండి కొనుక్కొని వచ్చాడు. మళ్లీ ఆ దొంగ మేక కొరకై శరభయ్యను వెంబడించాడు. అతన్ని చూసి మళ్లీ ఆ కుక్క మొరిగింది . మళ్లీ ఆ దొంగ పారిపోయాడు. అప్పుడు కూడా రాము ఆ కొత్తమేకను చూసే ఆ కుక్క మొరిగినదనుకొని ' అది మనమేకనే' అని అన్నాడు. కుక్క ఊరుకుంది .

ఆ తర్వాత మరికొన్ని రోజులకు శరభయ్య ఒక ఆవును సంత నుండి తీసుకొని వచ్చాడు . అప్పుడు కూడా మళ్లీ ఆ దొంగనే ఆ ఆవు కొరకై శరభయ్యను వెంబడించాడు. మళ్లీ అతన్ని చూసే కుక్క మొరిగింది. ఆ దొంగ పారిపోయాడు. అప్పుడు కూడా రాము అది తమ కొత్త ఆవును చూసే కుక్క మొరిగినదను కొని ఆ కుక్కను" ఇది మన ఆవుయే " అని దాన్ని సముదాయించాడు .

ఇలా కాదని ఆ దొంగ ఒకరోజు చీకటి పడగానే వారి ఇంటి పెరట్లో ఏకంగా ప్రవేశించాడు. అతడు గోడదూకి ఆవు వెనుక దాక్కున్నాడు . ఆ ఆవు తన కాలితో వాడిని బలంగా తన్నింది. వాడు 'వామ్మో' అని మొత్తుకొని ప్రక్కనే ఉన్న ఆ మేక పై పడ్డాడు . వాడి బరువుకు మేక 'మే,మే' అంటూ అరచి దాని ప్రక్కనే ఉన్న కోడిపుంజు పై పడింది. ఆ కోడి 'కొక్కొరొక్కో 'అని అరిచింది . అది గమనించి అప్పుడే అతన్ని చూసిన ఆ కుక్క మొరగ సాగింది. రాము ఆ దొంగను చూసి తన అలవాటు చొప్పున " అతడు మన దొంగయే " అని పలికి నాలుక్కర్చుకుని ' దొంగ ,దొంగ' అని గట్టిగా అరిచాడు. ఆ కుక్క వేగంగా పరిగెత్తి అతని మోకాలు అందుకుంది. ఆ దొంగ గాయపడి క్రింద పడ్డాడు. వెంటనే ఇరుగుపొరుగు వాళ్ళు వచ్చి చుట్టూ మూగి అతన్ని పట్టుకున్నారు. వారు రామూను, ఆ కుక్కను అభినందించారు. తర్వాత శరభయ్య దొంగను పట్టుకొనుటకు తన పెంపుడు ప్రాణులు చేసిన మేలును చూసి మురిసిపోయాడు. ఆ దొంగ తనను మన్నించమని , ఇకముందు శ్రమ చేసి బ్రతుకుతానని శరభయ్యను వేడుకొన్నాడు. శరభయ్య అతనిని హెచ్చరించి క్షమించి వదలిపెట్టాడు.

**సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, ధర్మపురి**








| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | | | | | 1 |
| 2 | | | 3 | 4 | |
| 6 | 5 | | | | 2 |
| 4 | | | | 1 | 6 |
| | 6 | 4 | | | 3 |
| 3 | | | | | 4 |

వేమన శతకం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్వి జనులకెల్ల నుండు తప్పు
తప్పు లెన్నువారు తమ తప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!

తాత్పర్యము:
ప్రపంచంలో ప్రతిఒక్కరు తప్పులు చేస్తారు. చిన్న పిల్లల నుంచి పెద్ద పిల్లలవరకు చిన్న తప్పయినా చేస్తారు. అందులో చాలామంది ఇతరుల తప్పులను పట్టేవారు ముందుకు వస్తారు. కానీ లోకంలో వున్న ప్రజలందరు సులభంగా చేసే తప్పులను మాత్రం తమకుతాము గ్రహించలేరు.

## ఈవారం కథ

# శౌచం (కథ )



" శ్రావణి  నువ్వు తాగేసిన మజ్జిగ గ్లాసు కడిగేసి వెళ్ళు. "

సణుకుంటూ తాను తాగేసిన గ్లాసు పైపైనే తొలిపేసి స్కూలుకు టైమ్ అయిపోతుందని వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయింది శ్రావణి.

శ్రావణి అమ్మ శాంతమ్మ చాలా శుభ్రత పాటించే వ్యక్తి. ఆ మాట కొస్తే శ్రావణి నాన్న గంగరాజు, తమ్ముడు సీతారామరాజు అందరూ స్వచ్ఛత అంటే చెవి కోసుకునే రకం. ఆయింట్లో శ్రావణి తప్ప పుట్టింది అంటారు ఆకుటుంబం గురించి తెలిసినవాళ్లు.

సాయంత్రం స్కూలునుంచి ఇంటికి వచ్చాక సీతారామం తెలుగు టెక్స్ట్ లో వచ్చిన ,శౌచం గురించి తన తండ్రిని అడిగాడు శ్రావణి పెరటిలో ఆడుకుంటూ ఒక చెవి ఇటు పడేసింది. శాంతమ్మ దొండ్లో ఆరేసిన బట్టలు తీస్తుంది.

కొడుకు సందేహం తీర్చటానికి తండ్రి గొంతుకిప్పాడు

" శౌచం అంటే శుభ్రత అని అర్థం. మనకు బాహ్యంగా కన్పడేది పరిశుభ్రత. అంతరంగికంగా కన్పడేది మాత్రం పవిత్రత. పరిశుభ్రత, పవిత్రత రెండూ కలిస్తే శౌచం అవుతుంది రా బడుదాయ్".

"అమ్మో దీనిలో ఇంత అర్థం ఉం దా!"

"వెరీ ఇంటరెస్టింగ్ దీని గురించి కాస్త లోతుగా తెలిసి కోవాలని వుందినాకు.నాన్న నాన్న చెప్పావా ప్లిజ్ ".

"సరే తెలిసి కోవాలన్న జిజ్ఞాస నీకుంటే చెప్పడానికి నాకేమి అభ్యంతరం ఉంటుంది? వినుమరి" అంటూ చెప్పడం ప్రారంభించాడు

" పరిశుభ్రత దైవత్వంతో

సమానమన్నారు మన పెద్దలు ఏనాడో . అందుకే కొన్ని నియమాలు గతంలో మన వాళ్ళు పాటించే వారు.రాను రాను అవి కనుమరుగై పోయాయి.అవి ఏమిటంటే బయటకు వెళ్లి  వచ్చినపుడు కాళ్ళు, చేతులు, ముఖం కడుక్కోవడం, బట్టలు మార్చుకోవడం చేసేవారు. కరోనా మహమ్మారి వచ్చాక కానీ దీని విలువ మాతరానికి, మీతరానికి తెలిసి రాలేదు కథ రా "అన్నాడు.

ఎప్పుడు వచ్చిరో కానీ శ్రావణి, శాంతమ్మ కూడా గంగరాజు చెప్పే విషయాలు కుతూహలం కలగటంతో వారిద్దరు కూడా వాళ్ల తో పాటు నిమగ్న మై పోయారు.

" నాన్న పెద్దలు చెప్పేవి,పాటించేవి శాదస్తం కాదా" అడిగింది శ్రావణి.

"నీలాంటి మిడిమిడి జ్ఞానం ఉన్నవాళ్ళందరికి అలాగే అనిపిస్తుంది"అంది శాంతమ్మ నోరుమూసుకుని నాన్న చెప్పే విశేషాలు తెలుసుకో ".

"అలాగే అమ్మా ". అంది శ్రావణి.

"అయ్యో రామా ఈ కబుర్లో పడి మీ టీ సంగతి మరచి పొయ్యాను. ఉ ఒడండి టీ తాగేసి మిగతా విషయాలు చెబుదురు గానీ" అంటూ వంటింట్లోకి వెళ్ళింది శాంతమ్మ.

టీ తెచ్చిచ్చింది.టీ త్రాగాడు" మన సంస్కృతి సంప్రదాయాల గురించి కొన్ని విషయాలు చెబుతాను."

"స్నానం చేసి అన్నం వండడం, వడ్డించడం, తినడం యివన్నీ మన సంస్కృతిలో భాగాలే. ఆనాడు మన పెద్దలు వంట చేస్తూ భగవంతుణ్ణి కీర్తిస్తూ వంట చేసేవారు. ఆ తరహా ఆహారంలో  శుచి, శుభ్రత, పవిత్రత వుంటాయిని నమ్మేవారు.మనసును కూడా పవిత్రంగా వుంచుకోవాలి. చెడు భావనలను మనసులోకి రానీయకూడదు. వీటితో బాటు అర్థ శౌ చం చాలా ముఖ్యమైనది అంటారు.మనం సంపాదిస్తున్న ధనం కూడా నీతి నిజాయితీలతో కూడినదై వుండాలంట.మన పురాణాల్లో కెలితే ధర్మదేవతకున్న నాలుగుపాదాల్లో శౌచం ఒకటని ధర్మరాజు చెప్పాడు.

మనం ఆ పాదాన్నే గట్టిగా పట్టుకుని మనల్ని మనం కాపాడుకోవాలి. శౌచం అంటే శుభ్రంగా వుండడం. శరీరాన్ని, మనసును, చుట్టూ ఉన్న సమాజాన్ని అన్నిటిని పరిశుభ్రంగా వుంచుకోవడం. ఇది అనారోగ్యాన్ని నిరోధించే ఉత్తమోత్తమ సాధనం.ముఖ్యంగా గుర్తించి కోవలసింది ప్రతీ వ్యక్తికి వ్యక్తిగత శౌచం చాలా అవసరం .  శౌచం అంటే పరిశుభ్రత, స్వచ్ఛత అని తెలుసుకున్నాం.ఇది బాహ్యాశౌచం గా చెప్పవచ్చు. అంతర్‌శౌచం అని మరొకటి వుంది. బాహ్య ఇంద్రియాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత బాహ్య శౌచం. అంతరింద్రిమైన మనసులోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే వికారాలను తొలగించుకోవడం అంతర్‌శౌచం. ఆధ్యాత్మిక ఉన్నతికి శౌచం, అందులోనూ అంతర్‌శౌచం అత్యంత ముఖ్యం అని చెబుతారు.

శౌచం అంటే శుభ్రంగా వుండడమే కాదు శరీరాన్ని, మనసును, చుట్టూ ఉన్న సమాజాన్ని అన్నిటిని పరిశు భ్రంగా వుంచుకోవడం. ఈ ధర్మాన్ని అందరూ గ్రహిస్తే మనం సరి కొత్త నవ సమాజాన్ని చూడొచ్చు. ఏమంటారు?" అన్నాడు.

"ఇంకో విషయం.సమాజం బాగుండాలి. అందులో నేనుండాలి అనుకోవాలి "

"ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూసేకన్నా మన వంతు ప్రయత్నం మనం చేద్దాం నాన్న అన్నారు" ఇద్దరు పిల్లలు.

"అందరూ రండి భోజనాలు చేద్దాం" అంది శాంతమ్మ.

భోజనం చేయడానికి ఒక్కొక్కరు ముఖం, కాళ్ళు, చేతులు కడుక్కుని, శుభ్రంగా తుడుచుకుని భోజనానికి అందరూ ఉపక్రమించారు.

**గాదిరాజు రంగరాజు**
**8790122275**

---

# దయ్యంతో ప్రేమ

నేను ఐదొవ బెంచ్ మీద కూర్చున్నాను నాముందు ఒక అబ్బాయి ఉన్నాడు వాని ముందు ఒక అందమైన  అమ్మాయి టాప్ వేసుకొని ఉన్నది తన జూతు చాల బాగాఉన్నది.తాను మాస్టర్ తో చాల ప్రశ్నలూ వేస్తుంది తన పేరు నాకు తెలియదు కానీ ఆ అమ్మాయి చాల అందంగా ఇంకా చాల తెలివిగా ఉన్నది.నేను ఆ అమ్మాయి తో కలవాలని అనుకున్న నన్ను కానీ అది కాలేదు ఎందుకంటె ఆ అమ్మాయి మా ఐటీ కాలేజీ లో అందమైన అమ్మాయి.క్లాస్ ఐపొఇనక తొందరగా ఆ అమ్మాయి ఇంటి కి వెళ్లిపోయింది.నేను ఆ సాయంత్రం నా ఐటీ మిత్రుణ్ణి తన పేరు అడిగియను ఆటను తన పేరు చెప్పాడు.తన పేరు ఆయుష్న అని చెప్పాడు.ఆ పేరు చాల బాగా ఉన్నది నేను సాయత్రం స్పెషల్క్లాస్ ఐపోయినతర్వాత నేను నా రూమ్ కి నడిచాను.నేను నా రూమ్ బైట ఉన్నాను కొద్దీ సమయం తర్వాత నేను రూమ్ లోపలి నడిచాను.నేను నా రూంని చూసి బాధ పాడాను ఎందుకంటె నా రూమ్ చాల గాందిరిమిల్లిగా ఉంది ఇంకా నేను నా రూమ్ ని శుభ్రాంగా పెట్టాను నాకు ఆ అమ్మాయి గురించి ఆలోచన వచ్చింది తాను చాల అందంగా ఉంది ఇంకా చాల తెలివిగా ఉంది అని ఆలోచిస్తుంటే అపుఉడే నా ఫోన్ మోగింది నేను నా ఫోన్ ని ఎత్తేను

హలో అని గట్టిగా శబ్దం వచ్చింది.

ఎవరు అని చెప్పాను?

నేను మీ బాబాయ్ నీ అని చెప్పాడు.

ఆన్ చూపు బాబాయ్, ఎలాఉన్నావు? అని చెప్పాను.

ఆన్ నేను బాగానే ఉన్న నూవు ఎలాగున్నావు? అని అడిగాడు.

నేను బాగానే ఉన్నాను, అమ్మ ఎలాఉన్నది అని అడిగాను.

అమ్మ బాగానే ఉంది. నీ పెళ్లి గురించి మాట్లాడుతున్నది?

నేను ఆ మాట విని చాల బయపపోయా, నాకు పెళ్లా అని అడిగాయను.

అవును అని బాబాయ్ చెప్పాడు.

నా చదువు ఇంకా ఉంది అని చెప్పను

నీ చదువు ఐపొఇనక తర్వాత అని బాబాయ్ చెప్పాడు

బాబాయ్ నేను ఒక అమ్మాయి ని ప్రేమిస్తున్నాను అని ధైరంగా చెప్పను.

బాబాయ్ ఆ మాట విని ఆచార్య పోయాడు. అమెర, నువ్వు పేర్మిస్తున్నావా? అని అడిగాయండు. అసలు ఆ అమ్మాయి ఎవరు? అని అడిగాడు బాబాయ్.

అవును, బాబాయ్ ఇంకా ఆ అమ్మాయితో కలవలేదు. రేపు అమ్మాయితో



కలవాలి అని చెప్పాను.

సరేలే, మీ అమ్మతో అడిగి చెప్తా అని బాబాయ్ ఫొనేని పెట్టేసాడు.

నాకు చాల బాధగా ఉంది.

మరుసటి రోజు నేను కాలేజీ కి వెళ్ళాను నా మిత్రులు నాకంటే ముందు కాలేజీ కి వచ్చారు నేను గంట కోటినాక క్లాస్ కు వెళ్ళాము నేను ఆ మరి రాదేమోఅని అనుకున్న నను కానీ ఆ ఆయుష్న  ఆలస్యంగా వచ్చింది నేను ఆయుష్న  ని చూసి నావను ఆయుష్న కూడా నావింది క్లాస్ అయిపోయిన తర్వాత నేను ఆయుష్న కలవాలి అని అనుకున్నాను తాను చితిలో కాఫీ షాప్ లో కలుద్దామని అని రాసింది ఆ చితి నాలుగు చాయి మార్చి నా దేగరికి వచ్చాయి

అది చూసి క్లాస్ లో అందరూ నన్ను చూసి మొహం మార్చుకున్నారు.నేను క్లాస్ అయిపోయిన తర్వాత ఐటీ కాలేజీలో ఉన్న కాఫీ షాప్ కు నడిచాను కొంత సమయం తర్వాత ఆయుష్న వచ్చింది బ్లాక్ సారీ కట్టుకుంది ఆయుష్న ఆ సారీ లో బాగా ఉంది.

నేను తాను కలిసి కాఫీ శాప్ లో కూర్చున్నాం మేము మాట్లాడుతుంటే అప్పులే వెయిటర్ వచ్చి ఆమె కావాలా సర్ అని అడిగాడు నేను తాను కలిసి హార్ట్ రాస్టర్స్ కాఫీ అని చేపనము కొంత సమయం మేము మాట్లాడు కున్నాం ఇంకా తన ఊరు మద్రాసు అని చెపింది నాది కేరళ అని చెప్పాను.కొంత సమయం తర్వాత వెయిటర్ కాఫీ తెచ్చాడు నేను కాఫీ తాగి బిల్లుకట్టి నేను తనను బైక్ మియా తన హాస్టల్ వరకు దింపాను తర్వాత నేను నా రూమ్ కి వాళ్ళను ఇలా మేముచాలా కల్సి ఉంన్నాం ఆ సమయంలోనే ఇద్దరికి ప్రేమ పుట్టింది. మేము కలిసి అనేవాళ్ళం ఇంకా కలిసి తిరిగేవాళ్ళం.

ఒక రోజు రాత్రి నేను ఇంకా ఆయుష్న కలిసి ఢిల్లీ యుక్కా మంచి రెస్తొరంత్ కి  వాళ్ళము ఆ రాత్రి ఆ రెస్తొరంత్ మంచి మంది తిని బిల్లుకట్టి బయటికి నడిచాము నేను నా కార్ ను తీసాను తాను నా పక్కన ఫోన్ లో సాంగ్స్ వీటుంది నేను చాలా స్పీడ్గ కార్ ని తోలుతున్నాను కొంత సమయం తర్వాత నేను ఆయుష్న ని పిలిచాను

కానీ తాను వినలేదు మరొక్కసారి తనను పిలిచాను అప్పుడు గాని తాను వినలేదు నేను కార్ యుక్కా స్పీడ్ ని డౌన్ చేశాను తాను తన మ్యోహం తిప్పింది అది చీసి నేను భయపైపోయాను ఇంకా సృహకోలిపోయాను ఎనుకంటె తాను ఆయుష్న  కాదు తాను దైయ్యం నన్ను కార్ ఉంచి డొప్పే సింది నేను రోజా మీద  ఉన్నాను.నేను కొంత సమయం తర్వాత లేచాను ఎటుచూసినా చీకటిగ ఉన్నది  నాకు ఏమి అర్థం కాలేదు  యందుకంటే నా కళ్ళకి బట్ట కట్టి నాట్లు అనిపించింది

కానీ నేను నిజంగా బయట చీకట్లో ఉన్నాను నా ముందు వాహనాలు చాల వేగన్గ వెళ్తున్నాయి నేను చాల మంది వాహనాలు ఆపేయను  కానీ నన్ను చూసి ఎవరు ఆపలేదు యందుకంటే వాళ్లకి  నేను ఒక్క దైయ్యం లాగ వాలు అనుకుంటున్నాను.

నేను చాల కష్టపడి ఒక కార్ ను ఆపేయను అది చాల వేగంగా వస్తుంది కానీ నేను ఆపగానే ఆ కార్  సర్రు ముని ఆగింది.

నేను ఆ మనిషి తో మెట్లెదాను అయిన నాతొ ఏమి మాట్లాలేదు నేను గమ్మున కార్ ఎక్కాను అయ్యిన చాల వేగంగా కార్ ని నడుపుతున్నాడు నాకు చాల భయం వేసింది అసలు అయ్యేనా నాటో ఎందుకు మాటలాడ లేదు అని అదే నా బుర్ర లో తిరుగుతుంది. అయితే నేను ఆయనను అన్న ఇక్కడ ఆపు అని చెప్పను  కానీ ఆయన ఏమి  చెప్పలేదు నా కు చాల భయం వేసింది. అన్న అని మూడు సారెలు పిలిచెను ఆయన ఒక్కసారి గ అయినా నావై పు తిరిగేయదు.ఆయన  మొహం చూసి నేను సృహతప్పి పడిపోయాను.

**షైక్. అనీస్**

## సరికొత్త సీరియల్

# చాకిరేవు



(గతవారం తరువాయి).

పెద్దకోటయ్య ఆరోగ్యం బాగలేకపోతే పులివెందులకు పరిగెత్తి పెద్ద ఆసుపత్రిలో చూపించుకుంటాడు. అదే నాకు ఆరోగ్యం బాగాలేకపోతే ఫక్కీరప్పతో నాటుమందు ఇప్పిస్తాడు. అది కూడా ఎక్కువగా బాగలేకపోతేనే. మాములుగా అయితే ఆమాత్రం ఓర్చుకోలేకపోతే ఎలా? అంటూ తిడతాడు.

ఉదయం లేచినప్పటి నుండి నిద్రపోయే వరకు ఒకేటే పనులుంటాయి. పెద్దకోటయ్య అంగట్లో కూర్చొని డబ్బు లెక్కపెట్టడం తప్ప మరే పని చేయడు. నేను మాత్రం ఇంట్లో అన్ని పనులు చేసుకోవాలి.

నేను కూడా ఏదో ఒక పని చేసుకోవాలి, అందులో వచ్చే డబ్బును ఎవరికీ భయపడకుండా అమ్మానాన్నలకు పంపాలి. అలా పని చేసి, డబ్బు పంపిస్తాను అంటే ఎందుకు ఒప్పుకుంటాడు? నేను అన్నం పెడుతుంటే, నీ డబ్బు మీ ఇంటికి ఎందుకు పంపుతావు అంటాడు.

ఎలాగైనా సరే ఏదో ఒక పని చేసి కాస్త డబ్బును దాచుకోవాలి, అమ్మానాన్నలకు పంపాలి. రాబోయే రోజుల్లో నాకేదైనా జబ్బు చేస్తే పెద్దకోటయ్య చూపిస్తాడో లేదోనన్న నమ్మకం లేదు. నమ్మకం లేకుండానే సంసారం చేశాను, బిడ్డను కన్నాను. పిల్లలను కనడానికి ప్రేమ, నమ్మకం లాంటివి అవసరం లేదనే సత్యాన్ని సమాజం అంగీకరించక తప్పదు. ఆలోచనల్లో ఉండగానే పెద్దకోటయ్య ఇంటికి చేరుకున్నాడు.

'ఇంకా పడుకోలేదా?' మత్తుగా అడిగాడు.

'మీ కోసమే ఎదురుచూస్తున్నాను' భర్త చేయి పట్టుకొని నెమ్మదిగా ఇంట్లోకి తీసుకెళ్లింది.

కాళ్లు, చేతులు కడుక్కొని స్నానాల గది నుండి బయటకు వచ్చాడు. అప్పటికే చేతిలో వేరే బట్టలు పట్టుకొని నిలబడింది. బట్టలను మార్చుకొని, మంచం మీద పడుకున్నాడు.

'చిన్నకోటయ్య ఎలా ఉన్నాడు? బాగా తింటున్నాడా? బక్కచిక్కి పోలేదు కదా?' ప్రశ్నల వర్షం కురిపించింది.

'సుఖంగా ఉన్నాడు, పంతులయ్యతో మాట్లాడాను, చిన్నకోటయ్య లెక్కలు బాగా చేస్తున్నాడన్నారు.'

పెద్దకోటయ్య కాళ్లను ఒడిలో పెట్టుకొని నొక్కుతూ 'తాగొద్దని చెప్పాను కదా' ప్రేమగా నసిగింది.

'ఎక్కువేమీ తాగలేదులే, ఏదో కొద్దిగా తాగినాను. చాలా రోజుల తర్వాత రంగడి నెంబర్ ఎగిరింది.'

ఎంత డబ్బు వస్తోంది, వెళ్తోంది లాంటి విషయాలు వరలక్ష్మికి పెద్దకోటయ్య చెప్పడు, చెప్పాల్సిన అవసరం ఏముందనుకుంటాడు. భార్యకు డబ్బు గురించి చెప్పకూడదని, చెప్తే కళ్ళు ఎర్రబడతాయని వెర్రి ఆలోచన, పిచ్చి సిద్ధాంతం.

'చిన్నకోటయ్యను చూసి చాలా రోజులయ్యింది. ఈసారి నన్ను కూడా పులివెందులకు తీసుకెళ్లండి' ఆశగా అడిగింది.

'పులివెందులకు నువ్వెందుకు? త్వరలో వాడే సెలవులకు వస్తాడులే' ఇంటి నుండి భార్య ఎక్కడికి వెళ్లకూడదు. అభద్రత, భయం, అనుమానం.

సంభాషణను పొడిగించడం ఇష్టంలేక, మరేం మాట్లాడినా ప్రయోజనం లేదని తెలిసి మౌనంగా కాళ్లు పట్టింది. బాగా అలసిపోయి ఉండటంతో ఆదమరిచి నిద్రపోయాడు.

***

మరుసటి రోజు ఉదయాన్నే గల్లాపెట్టే ముందు కూర్చొని సరుకులు ఎన్ని అయిపోయాయో, డబ్బు ఎంత వచ్చిందో లెక్కపెట్టడం మొదలు పెట్టాడు. వరలక్ష్మి వంట చేసుకుంటోంది కానీ మనసు మొత్తం పెద్ద కోటయ్య మీదే ఉంది.

డబ్బు తక్కువ వచ్చిందని కనుక్కుంటే ఏమంటాడో? ఏం చెప్పాలో అర్థంకాక సతమతం అయ్యింది. కావాలనే రెండుసార్లు అంగట్లోకి వెళ్లి వచ్చింది. పెద్దకోటయ్య డబ్బు లెక్కపెట్టడంలో నిమగ్నమయ్యాడు.

పెద్దకోటయ్యకు అంగట్లో ఎంత సరుకు ఉంది, ఎంత అయిపోయింది, ఎప్పుడు పులివెందుల నుండి సరుకు తేవాలి లాంటివి అలా చూసి ఇలా చెప్పేస్తాడు. డబ్బు లెక్కబెట్టే సమయంలో తినడానికి రమ్మంటూ వరలక్ష్మి కావాలనే పిలిచింది.

రెండు వందలు తేడా వచ్చినట్లు గమనించాడు కానీ సరిగా లెక్కబెట్టలేదేమోనని డబ్బును తీసుకొని ఇంట్లోకి వెళ్లాడు. డబ్బు లోపల దాచి తినడానికి కూర్చున్నాడు. తిన్న తర్వాత అంగట్లో నిమగ్నమయ్యాడు. పెద్దకోటయ్యకు అనుమానం రాకపోవడంతో వరలక్ష్మి ఊపిరి పీల్చుకుంది.

మధ్యాహ్నం పూట అంగడి పెద్దగా జరగదు, ఈరిగాడిని పిలిచి రెండు వందలు చేతిలో పెట్టి అమ్మకు ఇచ్చిరా అనింది. ఈరిగాడికి పదిరూపాయలు విడిగా ఇచ్చి, ఈ విషయం అయ్యగారికి తెలియకూడదనింది. ఈరిగాడు సంతోషంగా ఎగురుకుంటూ వెళ్లాడు.

కొద్దిసేపటి తర్వాత 'ఈరిగాడు ఎక్కడని?' పెద్దకోటయ్య అడిగాడు.

'ఒంట్లో బాగాలేదంటే ఇందాకే ఇంటికి వెళ్లమని చెప్పాను.'

'వాడు అబద్ధాలు కూస్తాడు, వాడి మాటలు నమ్మి ఇంటికి వెళ్ళమన్నావా?' బేజారుగా అరిచాడు.

'పోనీలేండి, ఏమైనా పని ఉంటే చెప్పండి.. నేను చేస్తాను.'

'ఏమీ లేదులే.. అంగట్లో కూర్చో, బయటకు వెళ్లి వస్తానన్నాడు.'

గండం గట్టు ఎక్కిందని వరలక్ష్మి ఊపిరి పీల్చుకుంది.

***

కొండారెడ్డికి యాభై సంవత్సరాలు ఉండచ్చు కానీ అలా కనపడడు. బలంగా, ఎత్తుగా ఉంటాడు. కొండారెడ్డి భార్య మంగమ్మకు ఊపిరితిత్తుల రోగం ఉంది. పైగా నడవలేదు. మంగమ్మతో కొండారెడ్డికి శారీరక సంబంధం లేక నాలుగైదు ఏళ్లు గడిచిపోయింది. అందుకే వారానికి రెండుసార్లు పులివెందులకు వెళ్తాడు.

ఇంటిపని, వంటపని కోసం పనిమనిషి సావిత్రిని పెట్టుకున్నాడు. ఇంటిపనితో పాటు కొండారెడ్డి శరీర దాహం కూడా తీర్చుకోడానికి సావిత్రిని లోబరుచుకున్నాడు. పనిమనిషితో గడపడం, పులివెందులకు వెళ్లి ఏం చేస్తాడో మంగమ్మకు తెలిసినా పట్టించుకోదు. పట్టించుకున్నా ఫలితం లేదని తెలుసు. మంగమ్మ ఆరోగ్యంగా ఉన్న సమయంలో కూడా కొండారెడ్డి చెడు తిరుగుళు తిరిగేవాడు. అప్పుడే ఏమీ అనలేకపోయింది, ఇప్పుడేం చేసుకోగలదు.

రెండేళ్ల నుండి పూర్తిగా ఇంటికే పరిమితమయ్యింది. తినడం, రామకోటి రాసుకోవడం, పూజలు చేసుకోవడం తప్ప మరే పని చేయదు, చేయలేదు. అప్పుడప్పుడు ఊపిరి తీసుకోడానికి చాలా ఇబ్బంది పడుతుంది. కొండారెడ్డి పట్టించుకోడు, పనిమనిషి సావిత్రే మంగమ్మ బాగోగులు చూసుకుంటుంది.

కొండారెడ్డికి పిల్లలు పుట్టలేదు, భార్య అనారోగ్యం వల్లే పిల్లలు పుట్టలేదని ఆరోపించాడు. నిజానికి కొండారెడ్డి అనేక మందితో చాలా సంవత్సరాలుగా శారీరకంగా కలిశాడు. ఎవరికీ పిల్లలు పుట్టలేదు, కనీసం గర్భవతులు కూడా అవ్వలేదు. లోపం ఎవరిలోనో తెలిసినా నేరం, ఆరోపణ మాత్రం భార్య మీదే నెట్టాడు.

మరో రెండు నెలల్లో సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఈసారి గెలిచే అవకాశం లేదని చాలామంది మాట. ఎలాగైనా గెలవాలని, దాని కోసం ఎంత డబ్బైనా ఖర్చు పెట్టాలని, మందును వంకలో నీటిలా పారించాలని నిర్ణయించుకున్నాడు.

డబ్బు ఎంత ఉన్నా అధికారం కూడా ఉండాలి. అధికారం లేకపోతే ప్రజలు భయపడరు. డబ్బుతో పాటు అధికారం ఉంటేనే వేములలో కొండారెడ్డి మాటకు ఎదురుండదు. దానికోసం ఏం చేయడానికైనా వెనుకాడడు.

***

నారాయణ బాబోగులను అచ్చుక్క చూసుకుంటోంది కాబట్టి గంగను వెంటబెట్టుకొని సద్దిబట్టలు సేకరించడానికి మళ్లీ అందరి ఇళ్లకు పాపులమ్మ తిరిగింది. మగ గాడిదను తోలుకొని పెద్దకోటయ్య ఇంటికి వెళ్లింది. ఆడ గాడిద గర్భవతి అయ్యింది.

'ఏం పాపులమ్మ చాలా రోజుల తర్వాత కనపడుతున్నావు, నీ కొడుకు ఎలా ఉన్నాడు?' వరలక్ష్మి ప్రేమగా పలకరించింది.

'బాగుందమ్మా, రమ్మని కబురు పంపారంట! సద్దిబట్టలు ఇస్తే రెండు రోజుల్లో ఉతికి ఇస్తాను.'

'బట్టలు చాలా ఉన్నాయి, కాస్త త్వరగా ఉతికి తీసుకురావాలి' నవ్వుతూ వెనుక వైపు నుండి రమ్మని చెప్పింది.

పాపులమ్మ ఇంటి వెనుకకు వైపు వెళ్లి బట్టలను మూట కట్టి గాడిద మీద గుడిసెకు తీసుకెళ్లింది. పెద్దకోటయ్య ఇంటితో పాటు మరో నాలుగిళ్లలో సద్ది బట్టలుతీసుకొని, చివరగా కొండారెడ్డి ఇంటికి వెళ్లింది.

ఇంటి వరండాలో పెద్ద కుర్చీ వేసుకొని చుట్ట కాలుస్తూ ఎవరితోనో మాట్లాడుతుండగా పాపులమ్మ కనపడింది. సావిత్రి ఇంట్లోకి వెళ్లి బట్టలు తెచ్చింది. బట్టలను మూట కట్టుకుంటూ ఉండగా పాపులమ్మ వైపు కైపుగా, మదంగా, కొవ్వుగా చూశాడు.

పాపులమ్మ కొండారెడ్డి వైపు చూడలేదు, బట్టలను తీసుకొని వెళ్తుండగా 'ఏమే కొడుకు పుట్టినాడు అంట కదా?' వెకిలిగా.

'అవునయ్య గారు' తలదించుకొనే సమాధానం ఇచ్చింది.

అప్పటివరకు మాట్లాడుతున్నవాళ్లను వెళ్లమన్నాడు. 'ఇలారా ఒకసారి' పాపులమ్మను పిలిచాడు.

భయపడుతూ, కంగారుగా కొండారెడ్డి దగ్గరికి వెళ్లింది. 'నీ మరిది ఆచూకీ తెలిసిందా?' పైనుండి కిందవరకు పాపులమ్మను పరిశీలించాడు.

'ఇంకా లేదయ్యా'

'ఇంకెక్కడ గంగులు.. ఎవరో చంపేసి ఉంటారు. ఆ పిచ్చిది పుట్టింటికి వెళ్లకుండా మీ దగ్గరే పెట్టుకున్నారంట, ఏమైనా నీ మొగుడు చాలా అదృష్టవంతుడు' వెకిలిగా, అసహ్యంగా నవ్వాడు.

అచ్చుక్క గురించి తప్పుగా మాట్లాడేసరికి పాపులమ్మకు కోపం వచ్చింది. కళ్ళు ఎర్రగా చేసి కొండారెడ్డి వైపు చూసింది.

'ఏందే అలా చూస్తున్నావు? ఇద్దరి పిల్లల తల్లివైనా ఒంట్లో కొవ్వు మాత్రం తగ్గలేదు. నీ మరిదికి పట్టిన గతే ఆదెన్నకు పడుతుందని' హెచ్చరించాడు.

ఒక్కక్షణం కూడా ఉండకుండా గంగ చేయి పట్టుకొని చకచకా వెళ్లిపోయింది. కొండారెడ్డి పాపులమ్మ వైపు చూస్తూ ఉండిపోయాడు.

ఏఏఏ

ఈరిగాడు పాపులమ్మ గుడిసెకు హడావిడిగా, కంగారుగా, గసపోసుకుంటూ వెళ్ళాడు.

బయటే ఉన్న సుబ్బక్క 'ఏమైంది ఈరయ్య? ఎందుకు పరిగెత్తుకుంటూ వచ్చావు?'

'మొన్న పాపులమ్మకు బట్టలు వేసాము, అయ్యగారి జోబీలో డబ్బు మర్చిపోయారంట, తీసుకురమ్మని చెప్పారు.'

'అవునా, సుబ్బక్క హడావిడిగా లోపలికి వెళ్లి బట్టలన్నీ వెతికింది. సుబ్బక్క హడావిడి చూసి ఏమైందని పాపులమ్మ ఆరాదీసింది. బట్టలన్నీ వెతికారు, ఎక్కడా డబ్బు దొరకలేదు.'

'నిన్నే వంకకు వెళ్లి ఆదెన్న బట్టలు ఉతుక్కొని వచ్చాడు. ఒకవేళ డబ్బు కనపడి ఉంటే చెప్పేవాడే' సుబ్బక్క కంగారుగా ఈరయ్య (ఈరిగాడు)కు చెప్పింది.

'అవన్నీ నాకు తెలియదు కానీ బట్టలు తీసుకొని నాతో పాటు పాపులమ్మను రమ్మను.'

పాపులమ్మ, సుబక్క.. పెద్దకోటయ్య ఇంటికి వెళ్లారు.

'పులివెందులకు వెళ్లి వచ్చి, జోబీలో ఉన్న డబ్బును తీయలేదు. అది చూసుకోకుండా వరలక్ష్మి బట్టలు వేసిందంట, మీరేమైనా తీసుకున్నారా?' చూశారా అని అడగకుండా తీసుకున్నారా అనడంలో పాపులమ్మ లాంటివాళ్ల మీద పెద్దకోటయ్య లాంటివాళ్లకు ఉన్న నమ్మకాలు, అభిప్రాయాలు తెలుసుకోవచ్చు. దళితులు, బీదలు.. పైకులాల వారికి దొంగలుగా, దోపిడీదారులుగానే కనపడ్డారు, కనపడుతున్నారు.

నిజానికి పైకులాలుగా పరిగణించబడుతున్నవాళ్లు శారీరక దోపిడీతో పాటు శ్రమ, ఆర్థిక దోపిడీ కూడా ఎక్కువగా చేస్తున్నారు. ఎవరి వీపు వాళ్లకు కనపడదన్నట్లు.. వాళ్ల కోసం శ్రమ చేసే వారిని దొంగలుగా చూడటం సమాజంలో జరుగుతూనే ఉంది.

'ఎంతమాట అన్నారయ్యా, మీ డబ్బు మేమెందుకు తీసుకుంటాము? తక్కువ కులస్తులమే కావచ్చు కానీ దొంగలము కాదు' సుబ్బక్క కన్నులు మసకబారాయి.

'మీరు దొంగలు కాకపోతే దొరలా? మీ గురించి ఎవరికి తెలియదు. కులం తక్కువ నా కొడుకులు దొంగతనాలు కాక ఇంకేం చేస్తారు? మీ లాంటివాళ్లను పల్లెలో నుండి తరిమేయకుండా పెట్టుకోవడమే స్వామి, కొండారెడ్డి చేసిన నేరం, తప్పు.'

'అయ్యగారు, మేము ఏరోజే కానీ దొంగతనాలు, దోపిడీలు చేసింది లేదు. తినడానికి తిండి లేకపోయినా పర్వాలేదు కాని తప్పుడు పనులు చేయము' పాపులమ్మ కాస్త గట్టిగానే బదులిచ్చింది.

'బాగా కొవ్వు పట్టి ఉన్నావే, అందుకే నోరు లేస్తోంది. నీ కొవ్వు ఎలా అనచాలో రేపు పంచాయితీలో చూస్తా, మీరు మూట-ముల్లె సర్దుకొని వెళ్లిపోవాల్సిందే' పల్లెలో ఉండే అర్హత మీకు లేదని దబాయించాడు.

సుబ్బక్క, పాపులమ్మ ఏడ్చుకుంటూ గుడిసెకు వెళ్లారు. 'ఇది కొండారెడ్డి పనేనా?' పాపులమ్మకు అనుమానం కలిగింది.

మరుసటి రోజు పంచాయితీ మొదలయ్యింది.


'చూడు పాపులమ్మ, బతకలేకపోతే బిచ్చం ఎత్తుకోవాలి, లేదంటే మరేదైనా చేసుకోవాలి కానీ ఇలా దొంగతనం చేయడం ఏమిటి?' కొండారెడ్డి కొవ్వుగా మాట్లాడాడు.

(మిగతా వచ్చేవారం)



జాని తక్కెడశిల
7259511956

# భారతావని ముద్దుబిడ్డ ఉక్కమనిషి పటేల్



**నాయకత్వ లక్షణాల కోసం 'సర్దార్' అనే పేరును ఇచ్చినందున, పటేల్ ఆధునిక భారతదేశ రూపశిల్పిగా ప్రశంసించబడ్డాడు, అతను వందలాది రాచరిక రాష్ట్రాలను యూనియన్‌లో విలీనం చేయడంలో మరియు అవసరమైనప్పుడు బలవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. "గొప్ప సర్దార్ వల్లభాయ్ పటేల్ పుణ్య తిథి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వం మరియు దేశ ఐక్యత పట్ల అచంచలమైన నిబద్ధత ఆధునిక భారతదేశానికి పునాదులు వేసింది" మరిన్ని వివరాలలోకి వెళితే....**

**(సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి డిసెంబర్ 15)**

నాడు భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు అధ్యక్షత వహించే అవకాశం రెండుసార్లు వచ్చినప్పటికీ గాంధీజీ జోక్యంతో చివరి నిమిషంలో వల్లభాయ్ పటేల్ తప్పుకుని నెహ్రూకు అవకాశం ఇవ్వవలసి వచ్చింది. గాంధీ, నెహ్రూ వంటి అగ్ర నాయకులతో సైద్ధాంతికంగా విభేధాలున్నప్పటికీ స్వాతంత్ర్య సాధన కోసం వాటినన్నిటినీ పక్కన పెట్టి వారితో కలిసి పనిచేశారు. గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్ లో 1875వ సంవత్సరం అక్టోబర్ 31న వల్లభాయ్ పటేల్ జన్మించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెట్రిక్యులేషన్ తరువాత ఇంగ్లాండ్ వెళ్ళి చదువుకోవాలని ఉన్నా వెళ్ళలేక డిస్ట్రిక్ట్ ప్లీడర్ పరీక్ష పాసయి లాయర్ గా కొంతకాలం ప్రాక్టీస్ చేశారు.

1910వ సంవత్సరంలో లండన్ లోని "మిడిల్ టన్"లో బారిస్టర్ చదువుకోవడానికి వెళ్ళి 1913వ సంవత్సరంలో తిరిగి వచ్చారు. అహ్మదాబాద్ లో ప్రాక్టీస్ ప్రారంభించిన పటేల్ అనంతికాలం లోనే సుప్రసిద్ధులయ్యారు. పటేల్, శాస్త్రి, గాంధీజీ, నెహ్రూ, నేతాజీ వంటి ఎందరో నాయకులు మరెందరో సామాన్యుల త్యాగాలు, కృషిల ఫలితంగా 1947వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఆంగ్లేయుల దాస్యశృంఖలాల నుండి విడివడి భారతదేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంది.

కాని హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛావాయువు పీల్చలేదు. నిజాం పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ కరువైంది. దీనితో అప్పటి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి కె.ఎం. మున్షీ హైదరాబాద్ సంస్థాన పరిస్థితి పరిశీలించి విషమించిందని కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక పంపించినారు. ఈ మేరకు ఆ నాటి కేంద్ర గృహ రక్షణ మంత్రి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, జె.ఎస్. చౌదరి నేతృత్వంలో నాడు జరిగిన ఈ ప్రణాళికకు "పోలో" అని నామకరణం చేశారు. సైనికులు తమ వ్యూహాలకు పేర్లు పెడ్తారు. హైదరాబాద్ "పోలో" అనే ఒక క్రీడకు ప్రసిద్ధం. అందువల్ల దానికి "పోలో" అని పేరు పెట్టారు. "పోలో" ఆటలా సైనిక చర్య జరుపుతామని ఆ పేరు పెట్టారు. సదరన్ కమాండు వారు "హైదరాబాదు సైన్యానికి దాడి చేసే శక్తి లేదని" నివేదిక అందించారు. ఆనాటి నుంచి భారతదేశంలో అనుకూలంగా హైద్రాబాద్ లో వ్యతిరేకంగానూ పరిణామాలు సంభవించాయి. భారత సైన్యానికి సహితం ఒక చిన్న చిక్కు వచ్చింది. గూఢ చర్యాదళం పటిష్టంగా లేదు. నిజాం సైనిక దళాలను గురించి సరియైన అంచనా వేయలేకపోయారు. ఈ పనిని ఏజెంట్ జనరల్ కె.ఎం. మున్షీ సుగమం చేశారు. వారు హైదరాబాదు సైన్యంలో ఒక అధికారిని లోబరుచుకున్నారు.

**(మిగతా 8వ పేజీలో)**





(7వపేజీ తరువాయి)

అతను హైదరాబాదు సైన్యపు వివరాలను స్పష్టంగానూ ఖచ్చితంగానూ తెలియపరిచాడు. ఇది భారత సైన్యానికి ఎంతో ఉపకరించింది. అంతేకాదు జె.ఎన్. చౌదరికి హైదరాబాదు సునాయాసంగా జయించగలం అన్న సంపూర్ణ విశ్వాసం ఏర్పడింది. భారత సైన్యం దూకడానికి సిద్ధంగా ఉంది. అయిదు వైపుల నుంచి ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉంది. నిరీక్షణ ఆదేశాలకోసమే రణభేరిబీ భారత ప్రభుత్వ ఆదేశాలు అందాయి. 1948 సెప్టెంబరు 12 అర్ధరాత్రి దాడి ప్రారంభం అయింది. పశ్చిమ వ్యూహపు సిక్కుసేన 13 సెప్టెంబరు తెల్లవారే వరకు "జల్కోట" గ్రామం పట్టుకున్నారు. ఈ మొత్తం దారిలో ఎదిరించే వాడే లేకపోయాడు. గ్రామం బయటకు ఒక ఫిరంగి కనిపించింది. అది పేలనేలేదు. అది పేల్చేవారు భయపడి పారిపోయారు. బోరి నది మీద "సతదుర్గ్" వంతెన కీలకమైంది. దాని కొరకు భీషణ సంగ్రామం జరుగుతుంది అనుకున్నారు.

అంతే కాదు. దాన్ని పేల్చివేస్తే పురోగమనం మందగిస్తుంది. ఆశ్చర్యము అదృష్టమూ ఏమంటే, ఆ వంతెనకు రక్షణ లేనేలేదు. భారత సైన్యాలు అవలీలగా దాన్ని వశపరుచు కున్నాయి. భారత సిక్కు దళానికి పురోగమనం అనాయాసం అయిపోయింది. 13 సాయంకాలానికి 61 మైళ్ళు లోపలికి చొచ్చుకు వచ్చింది. "ఉమర్గా"ను పట్టుకుంది. మరోవైపు నుంచి గూరా దళం ఔరంగాబాదు జాల్నా మార్గం సుగమం చేసుకుంది. 2. తూర్పు వ్యూహంబీ గూరా సైనికులు 13 ఉదయం దాడి ప్రారంభించారు. ఈ ప్రాంతంలో గట్టి రక్షణ ఉంటుంది అనుకున్నారు. ఇక్కడి నిజాం సైన్యపు మోహరింపును గురించి అంతకు ముందు మద్రాసు ప్రధాని రెజిదూర్ బెదిరారు. కాని, తొలి మూడు గంటల్లో నామ-అమాత్రపు ఎదిరింపు కూడా లేదు అమరింత ముందుకు సాగింది. మునగాల ఆక్రమించింది. 3. దక్షిణ వ్యూహంబీ రాయ్ చూర్ ప్రాంతంలో ఒక తుంగభద్ర వంతెనను వశపర్చుకుంది. ఆలంపూరం కొప్పల్ రైల్వేస్టేషన్లను అందుకుని, "జింగెరా" చేరుకున్నారు. 4. ఉత్తర వ్యూహంబీ ఈ ప్రాంతంలో నిజాం సైన్యం కనిపించనే లేదు. రజాకార్లు అల్లాహెూ అక్బర్ సాయంకాలానికి షింగోలీ చేరుకున్నారు. 5. వాయువ్యూహంబీ హైదరాబాదు వాయుదళం పటిష్టమైంది అనుకున్నారు. కాని ఏనుగు పిత్తినట్లయింది. పగటి వేషగాని పగిదిగా మారింది. భారత విమానాలకు ఎక్కడా ఆటంకం కలగలేదు. నిరాటంకంగా, అనాయాసంగానే స్వేచ్ఛగా విహరించాయి. తొలి కొన్ని గంటల్లోనే "గగనతలం" వశపర్చుకు న్నారు. నిజాం రజ్వీ తమ వాయుదళాన్ని గురించి గుప్పించింది. పదజాలం మాత్రం అని అర్థం అయింది. ఇంతకు ఈ మహా వాయుదళంలో వరంగల్లులో ఒక్కటి బీదర్ లో రెండు విమానాలున్నాయి. సిడ్నీ కాటన్ తెచ్చిన విమాన విధ్వంసం మూట విప్పలేదు. భారత వైమానిక దళం వరంగల్లు విమానాన్ని తొలి దెబ్బకు, బీదర్ విమానాలను మలి దెబ్బకు విధ్వంసం చేశాయి. హైదరాబాదు వైమానిక దళం నిద్ర లేవకముందే అంతా అయిపోయింది. నిద్ర లేచి వారు "పరేడు"కు బయలుదేరారు. అది కూడా అవసరం



లేకపోయింది. అలా సాగుతూనే పోయినాయి సైన్యాలు. రెండో రోజు రజ్వీ జన్మస్థలం "లాతూరు" ఆత్మ సమర్పణం చేసింది. మేజర్ "ఫ్రెడ్డీ ఫ్రీమాంటల్" జాల్నా-జాంగాబాదు, పెక్టాకార్ లో నిరాటంకంగా ఠీవీగా దర్జాగా గూరా సేనతో సాగిపోతున్నాడు. తోవలో ఒక గ్రామం దర్శనం ఇచ్చింది. రక్షణ లేదు. దళాలు సలాయనం అయినాయి. కాని, పూరిండ్లు, మట్టి మిద్దెలు, ఆకలితో వున్న జనం ముక్కు కారుతున్న పిల్లలు కనిపించారు. అతనికి జాలి కలిగింది. తుపాకి పక్కన పెట్టాడు. దీనితో అంత పని లేకుండా పోయింది. ఫ్రెడ్డీ గ్రామసేవ, సమాజసేవ ప్రారంభించాడు. అప్పటి నుంచి ఆ గ్రామానికి "ఫ్రెడ్డీనగర్" మారుపేరైంది. ఇక్కడ విమాన ధ్వంసని గురించి జనం చెప్పుకున్న ఒక కథ చెప్పాలి. భారత విమానాలు హైదరాబాదు విమానాశ్రయం వైపు వస్తున్నాయి. వీటికి దూరం నుంచే విధ్వంసంకి కనిపించింది. వారు కాస్త జాగ్రత్త పడ్డారు. గమనం తగ్గించారు. విధ్వంసంకి ధ్వంస పరిధిలోకి విమానాలు వచ్చాయి. ధ్వంసంకి కదల్లేదు. విమానాలు ధ్వంస పరిధి బయట తిరిగాయి. ధ్వంసంలో కదలిక కనిపించలేదు. పరిధిలోకి వచ్చాయి. అయినా కదల్లేదు. అప్పుడు భారత విమానాలు దిగాయి. తీరా చూస్తే ధ్వంస కిలో మనిషి లేదు. విమానాశ్రయం నిర్మానుష్యం. ఇది జనం చెప్పుకునే కథ. అయితే ఇందులో కీలకం అయిన సత్యం ఉంది.మర ఎంత గొప్పదయినా నడిపే మనిషి ముఖ్యంపరికరాలు సాధించడం కన్నా వాడడం ముఖ్యం పోలీసు చర్యను గురించి జానపదులు విచిత్రంగా చెప్పుకుంటారని డా. దాశరథి రంగాచార్య జీవనయానంలో పొందుపరిచారు. 17వ తేదీ వరకు ఉత్తర వ్యూహపు సైన్యం హింగోలి ఆసిఫాబాదు చేరుకుంది. సైన్యం ఇంకా నగరానికి చాలా దూరంలో ఉంది. నిజాం దాసోహం అన్నాడు. అంతకు ముందే సేనలు లొంగాయి. లొంగిపోవలసిందని నిజాం ఫర్మాను జారీ చేశాడు. అది అతని చరమ ఫర్మాను. దక్షణ సదన్ లో సంచలనం ఎక్కువయింది. నిజాం లొంగుబాటుకు సంబంధించిన పత్రం సిద్ధం అయింది. అది జె.ఎన్. చౌదరి తీసుకెళ్ళాల్సింది. కాని మున్షీ రాజనీతిజ్ఞుడు నిజాం సైన్యాల ప్రధానాధికారి మేజర్ జనరల్ ఆలీ అహ్మద్ ఎల్.ఎడ్రోస్ ను మున్షీ పిలిపించారు. లొంగుబాటుకు సంబంధించిన పత్రం అతనికి అందించారు. దాన్ని నిజాముతో దక్కన్ రేడియో మీద చదివించే బాధ్యత ఎడ్రోసుకు అప్పగించారు. చదవాల్సిన పత్రం నిజాముకు సమర్పించాడు. నిజాం అందులో ఒక్క అక్షరం మార్చలేదు. సోమాజీ గూడలోని దక్కన్ రేడియోకు చేరుకుని, నిజాం బుద్ధిమంతుడయిన పిల్లవానివలె చదువమన్నట్లు చదివాడు నిజాం. తన పదవీచ్యుతుని శాసనాన్ని తనే చదివాడు. ఆనాటి కేంద్ర గృహ రక్షణ ఉపప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జె.ఎస్.చౌదరి నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానం మరో కాశ్మీర్ సమస్యగా తయారయ్యేది. ఐక్య భారతావని కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన పటేల్ 15 డిశంబర్ 1950 లో పరమపదించారు. (1875-1950)

**కొలనుపాక కుమారస్వామి**
**9963720669**



# నాగదేవతారాధన

మన సంస్కృతిలో నాగదేవతారాధ నకు విశిష్ట స్థానం ఉంది. సృష్టిలోని సకల జీవరాసులలో పరమాత్మను దర్శిస్తూ, ఏ ప్రాణినీ బాధించకూడదని, దేనివల్ల జరగాల్సిన మేలు దాని వల్ల జరుగుతూనే ఉంటుందని విశ్వసించే ధర్మం మనది. ఇలాంటి సందేశంతోనే సర్ప పూజ ఆచరణలోకి వచ్చిందంటారు. నాగదేవత ను ఆరాధించే సంస్కృతి ప్రపంచ వ్యా ప్తంగా పలుప్రాంతాలలో ఉంది. నాగదే వతారాధన చేయడానికి కారణం ఏదైె నా, ఆచరించే విధానాలు వేరు వేరుగా ఉంటాయి. కొన్ని వేద మంత్రాల్లో సర్పమం త్రాలు ప్రత్యేకంగా ఉన్నాయి. గుళ్ళు, గోపురాలు, విగ్రహాలు లేనప్పటినుండి కూడా సర్పారాధన ఉన్నట్లు తెలుస్తుం ది. ప్రకృతితో బాటు నాగారాధన చేయడం అనాదిగా వస్తున్న ఆచారం. తెలుగు రాష్ట్రాలలో కొన్నిప్రాంతాలలో శ్రావణ శుద్ధ చవితి, పంచమి నాడు బీ మరికొన్ని ప్రాంతాలలో కార్తీక శుద్ధ చవితి, పంచమి నాడు నాగుల చవితి పం డుగను ఘనంగా జరుపుకొంటారు.

నాగుల చవితినాడు సర్పాలను, పంచమి నాడు గరుత్మంతుని పూజిం చి వ్రతాలు చేస్తారు. పురాణాలలో వీటి గురించి అనేక కథలున్నాయి. గ్రీష్మ ఋతువులో పాములు బయట సంచ రించవు. వర్ష, శరదృతువులలో పాములు స్పందించి బయట సంచరిస్తాయి. శ్రావణమాసంలో బయట ఎక్కువ సంచరిస్తాయి కనుక అప్పుడు నాగపూజ ప్రాధాన్యత సంతరించుకొంటుంది.

నాగారాధనతో కళ్ళు,చెవులు, చర్మ సంబంధిత వ్యాధులు పోతాయనీ, సంతానం కలుగుతుందని ఒక నమ్మకముంది. కొన్ని వ్యాధుల నిర్మూలనలో పాము విషం తగు మోతాదులో మందులలో కలిపి వాడుతారు. అందుకే దేశం, ప్రాంతం అనికాకుండా, అన్ని చోట్లా చాలామంది సర్పారాధన చేస్తారు.

ఆది శేషుడు (అనంతుడు), వాసుకి తక్షకుడు, శంఖపాలుడు, గుళికుడు, పద్మ్మడు, మహాపద్మ్మడు, కర్కోటకుడు, ఐరావతుడు, ధనుంజయుడు, ధార్తరాష్ట్రుడు సర్పజాతికి మూల పురుష లని, మహానాగరాజులని పురాణాలలో చెప్పబడింది.

హిందూ ధర్మంలో నాగులు, సర్పాలు అని రెండు రకాలున్నాయి. భగవద్గీత 10వ అధ్యాయంలో శ్రీకృష్ణుడిలా అన్నాడు : " ఆయుధానామహం వజ్రం ధేనూ నామస్మి కామధుక్/ ప్రజనశ్చా స్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ". నేను ఆయుధాలలో వజ్రాన్ని, గోవుల్లో కామధేనువును, సృష్టించే వాళ్ళలో మ న్మథుడిని, సర్పాలలో వాసుకిని అని అర్థం. వాసుకి శివుని ఆశ్రయించి, ఆ యనకు అలంకారంగా ఉంటుంది. ఈ వాసుకినే తాడుగా చేసుకొని క్షీరసాగర మథనం జరిగింది. " అనన్తశ్చాస్మి నా గానాం, వరుణోయాద సామ హమ్/ పి త్రూణామర్యమాచాస్మి యమః సంయ మతామహమ్" నేను నాగులలో అనం తుడిని, జలచరాలలో వరుణుడుని, పితృలలో ఆర్యముడిని, సంయమ వంతులలో నిగ్రహాన్ని అని కూడా అన్నాడు శ్రీకృష్ణ డు. నాగులలో అనంతుడిని అని ఆయన అభిప్రాయం. అనంతుడే ఆదిశేషుడు. ఈయన కద్రువకు పెద్ద కొడుకు. రెండవ వాడైన వాసుకికి అన్న. కద్రువ తమ పినతల్లి వినతకు చేసిన అన్యా యానికి చింతించి, అనంతుడు శ్రీమహా విష్ణువును గురించి తపస్సుచేసి, ఆ యన తన దేహంపై విశ్రాంతి తీసుకొనే లా వరం పొందుతాడు. అనంతుని అ పార బలాన్ని గుర్తించిన బ్రహ్మ అతనిని భూభారాన్ని మోయమని చెబుతాడు. ఈ అనంతుడే ఆదిశేషునిగా అదృశ్యరూపంలో భూమిని మోస్తుంటాడని నమ్ముతా రు. అనంతుడు వివిధ అవతారాల సమయంలో శ్రీ విష్ణువును అనుసరించా డు. రామావతారంలో లక్ష్మణునిగా, కృ ష్ణావతారంలో బలరామునిగా, వేంకటే శ్వరావతారంలో గోవిందరాజులుగా, భ క్తి మార్గం బోధించడానికి శ్రీ రామాను జాచార్యులుగా అవతరించాడని పురా ణోక్తి. మన పురాణాలలో ప్రధానంగా 12 మంది నాగరాజులు



కనిపిస్తారు. అనంత, వాసుకి, పద్మనాభ, శేష, కంబల, కర్కోటక, ధృతరాష్ట్ర, అశ్వతర,కాళీయ, శంఖపాల, పింగళ, తక్షకులనేవి వారి పేర్లు.

పురాణాల ప్రకారంసర్పాలు, నాగు లు సోదరులే అయినా వారి మధ్య కొంత తేడా ఉందంటారు పెద్దలు. నాగులు కామరూపధారులు. అవి కావాలనుకొన్నప్పుడు మానవ రూపంలోనూ, ఇత ర రూపాలలోనూ కనపడగలవు. సర్పాలు భూమిపైనే ప్రాకుతుంటాయి.వీటికి కామరూపధారణ శక్తికానీ, ప్రత్యేక లోక ము కానీ లేవు. ఇవి జీవరాశులను భు జిస్తుంటాయి. నాగులకు విశిష్ట లోకం ఉంది. ఇవి వాయువును ఆహారంగా తీ సుకొంటాయి. అంటే గాలిని పీల్చి బ్రతు కుతాయన్నమాట. సర్పాలలో దేవతా సర్పాలుంటాయట. అవి సాధారణంగా మనకు కనపడవు. అయితే దేవతా సర్పాలు తిరుగాడే చోట మొగలి, లేక మల్లెపూల వాసన, కాలంకాని కాలంలో కూడా వెదజల్లబ డుతూంటుంది. భక్తుల భక్తికి మెచ్చి నాగులు, దేవతా సర్పాలు మనిషికి ఆరోగ్యాన్ని, సంతా నాన్ని ప్రసాదిస్తాయని నమ్ముతారు.

మానవులు శౌచంతో, ధర్మ సత్య నిష్ఠ లతో, దైవభక్తిని కలిగి ఉండే రోజులలో, నాగదేవతారాధన సమయంలో నాగులు మానవ జాతితో కలిసి సంచ రించేవట. కానీ సత్య ధర్మ నిష్ఠలు, శౌచం తగ్గిపోతున్న రోజులు కనుకనే పూర్వం లాగా ఇప్పుడు నాగులు మానవ రూపంలో సంచరించడం లేదని కొందరి వాదన. అయితే నిష్ఠాగరిష్టులైన నాగ భక్తులకు దేవతా సర్పాలు దర్శనం, వరాలు అ నుగ్రహిస్తున్నాయని ఆ అనుభవం పొం దిన కుటుంబాల వారు అంటారు. మన కు సాధారణంగా కనిపించేవి మామూ లు పాములే. నాగుల చవితికి, నాగ పంచమికి నాగదేవతలకు పూజలు చేయాలి. నాగు పాములు పాలు త్రాగవు. అవి అపరిశుభ్ర ప్రదేశాలలో ఉండవు. అందుకే నాగబంధ శిల్పాలపై పాలతో అభిషేకం చేసి, వివిధ పూజా ద్రవ్యాలతో, పూల తో పూజ చేస్తారు. నువ్వుల చలిమిడిని నైవేద్యంగా సమర్పిస్తారు.

కుమారస్వామి తారకాసురుని సంహరించాడు. అందువల్ల చాలా ప్రాంతాలలో నాగులను స్కందునిగా, కార్తికే య, మురుగన్ వంటి పేర్లతో ఆరాధిస్తారు. నాగారాధన చేసే రోజున భూమిని దున్నడం, తవ్వడం, చెట్లు పుట్టలు కొ ట్టడం, కూరగాయలు తరగడం, పిండి దంచడం, వంటచేయడం నిషేధం అని ఇతిహాస పురాణాలంటున్నాయి. "

సుబ్ర హ్మణ్య స్వామిని నాగులకు ప్రతిరూపముగా ఆరాధించడం ప్రాచీన కాలం నుండీ ఉంది. స్కాంద పురాణం, శైవసిద్ధాంత గ్రంథాలు, కథాసరిత్సాగరం, భేతాళ పంచ వింశతి కథల్లో, సంస్కృత సాహిత్యంలో కుమార సంభవం, మృచ్ఛకటికం వంటి రచనలలో కుమారస్వామి ప్రశంస విరివిగా ఉంది" అని డాక్టర్ పి.రమేష్ నారాయణ తమ"సర్పారాధన వైశిష్ట్యము" అనే గ్రంథములో చెప్పారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు "నేను సేనానులలో కార్తికేయుడను"అని ప్రకటించడం షణ్ముఖుని గొప్పదనం ద్యోతకమవుతు న్నది.

నాగుల చవితి/ నాగ పంచమి రోజు ఉదయాన్నే లేచి, తలంటు పోసుకొని, ఇంట్లో దేవుని వద్ద దీపారా ధన చేయాలి. తర్వాత దగ్గరలో ఉన్న పుట్ట దగ్గరకు పోయి దీపం వెలిగించి పూజ చేసి, చలిమిడి, చిన్నచిన్న ఉం డ్రాళ్ళు, వడ పప్పు, అరటి పండ్లు నివే దన చేయాలి. చాలా మంది ఆ రోజం తా ఉపవాసం ఉంటారు. పుట్ట మన్ను ను చెవుల, కండ్లపైన రాసుకొంటారు. అలాచేస్తే చెవుల, కంటికి సంబంధించి న వ్యాధులు రావని నమ్మకం. నాగేం ద్రుని అష్టోత్తర శత సహస్ర నామావళి, నాగేంద్ర స్తోత్రం వంటివి నిష్ఠగా పఠించి తమ సకల దోషాలు తొలగి పోవాలని కోరుకొంటారు. "మయూరాధిరూఢం, మహావాక్యగూఢం/మనోహారిదేహం,మహచ్చిత్తగేహం/మహీదేవదేవం, మహా వేదభావం/ మహాదేవబాలం భజే లోకపాలం" మొదలుగా గల సుబ్రహ్మణ్య స్తోత్రాలతో సుబ్రహ్మణ్యుని ఆరాధిస్తారు.

నాగుల చవితి రోజు ఇల్లు అలికి, గడపలకు పసుపు కుంకుమలు రాసి, గుమ్మాలకు తోరణాలు కట్టి, ముగ్గులు వేసి, పూజామందిరాన్ని అలంకరించి, పళ్ళెంలో బియ్యంపోసి, ఎరుపు వస్త్రం పరచి, కలశాన్ని ఉంచి, నాగ ప్రతిమను ప్రతిష్ఠించి, మందారాలు, కనకాంబరా లు, ఇతర ఎర్రని పూలతో పూజించి, నైవేద్యం చేసి, స్తోత్రపాఠాలు చదివి, ఉపవసించాలి. ప్రకృతిని దైవ సమానంగా భావించి చెట్టు పుట్ట రాయి రప్ప కొండ కోన నది పర్వతాలను, సమస్త ప్రాణ కోటిని దైవ ముగానే భావించి పూజించడం భారతీ య సంస్కృతిలోని విశిష్టత. ప్రకృతి ఆరాధనలో భాగంగానే పాములను నాగ రాజు, సుబ్రహ్మణ్యస్వామి రూపాలుగా తలచి పూజిస్తారు. పాములు భూమి లోపల నివసిస్తూ భూసారాన్ని కాపాడేప్రాణులుగా, సమస్త జీవకోటికి నీరును ప్రసాదించే దేవతలుగా భావిస్తారు. పం ట పొలాలను పాడుచేసే ఎలుకలు, ఇతర పురుగుల బారినుండి పంటను కాపాడే రైతు మిత్రులు పాములు. మనిషి దేహంలోని వెన్నెముకను "వెన్నుబాము" అంటారు. మూలాధారం లో ని కుండలినీ శక్తి పాము ఆకారంలో చుట్టలు చుట్టుకొని ఉంటుందంటుంది యోగశాస్త్రం. నాగులచవితి రోజున సర్పారాధన చేసి,కుండలిని ధ్యానించి శ్రీ మహా విష్ణువు తల్పమైనఆదిశేషుని ఆశీస్సులు పొందాలని ప్రజలు భావిస్తా రు.

సర్పభయం తొలగడానికి..." రురుం,సహస్రపాదంచ,ఆస్తికంమునిపుంగవం/ శయనే యస్మరేన్నిత్యం సర్పేభ్యో భయనాశనం" అనే శ్లోకాన్ని నిద్రించడానికి ముందు చెప్పుకోవాలని పెద్దలు చెబుతారు. ఆస్తీక మహర్షిని స్మరించినంతనే సర్పపీడ నివారించబడుతుందని ఒక విశ్వాసం.

నాగారాధన గ్రీసు, ఈజిప్టు, చైనా, జర్మని, ఆఫ్రికా, బాబిలోనియా, ఫినీషియా, వంటి దేశాలలో వివిధ రూపాలలో ఉంది. న్యూజిలాండ్, ఐర్లాండ్, అం టార్కిటికా ప్రాంతాలలో పాములు కన పడవు. ఫ్రెంచ్ దేశ రచయిత క్రిస్టియన్ జాక్ రచనలు "రామసెస్ సీరీస్", మరి యు, " ద స్టోన్ ఆఫ్ లైట్ – ద వైజ్ ఉమన్"లలో ఈజిప్ట్ పూజారిణుల సర్పారాధనలు, చక్రవర్తులైన ఫారోల నాగ సంబంధ విశేషాలు, విశ్వాసాలు వర్ణించబడ్డాయి.జార్జ్ స్మిత్, J.D. డీన్‌ల రచనలు సర్పారాధన విశ్వ వ్యాప్తం గా ఉన్న అంశమని వెల్లడిస్తాయి. సర్పారాధన భారత దేశంలోని రెండు తెలుగు రాష్ట్రాలు, కర్నాటక, తమిళ నాడు, కేరళ, రాజస్థాన్ (గోగా నవమి), పంజాబ్ (గుంగెపీర్), ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఒడిషా, మహారాష్ట్రలలో ఘనంగా జరుపబడుతుంది.

**గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి, 94407 81236**

# పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే..



అసలే చలికాలం.. సీజనల్ వ్యాధులు విచ్చలవిడిగా వేధిస్తుంటాయి. అయితే, ఈ చలికాలంలో జలుబు, దగ్గు, వంటి సమస్యలకు అనేకమైన ఇంటి చిట్కాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఖర్జూరం,పాలు.. ఖర్జూరం కలిపిన పాలు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పాలల్లో ఖర్జూరం కలిపి తీసుకుంటే చలిలో ఉపశమనం ఇస్తుంది. మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

పాలు-ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ %దీ%12, ఇతర ముఖ్యమైన ఖనిజాల నిధిగా పిలుస్తారు. ఈ రెండింటీ కలయిక ఎముకలను బలోపేతం చేస్తుంది. కండరాల పెరుగుదల, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని రక్షించే యాంటీఆక్సిడెంట్లు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. పాలలో ఉండే కాల్షియం, ఖర్జూరంలో ఉండే మినరల్స్ కలిసి ఎముకలను బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా పిల్లలు, టీనేజర్లు, వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను, మలబద్ధకం, అజీర్ణం, ఇతర జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరంలో ఉండే సహజ చక్కెర శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే పొటాషియం రక్తపోటును, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

పాలు, ఖర్జూరం రెండింటిలో యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని బలోపేతం చేసి సంక్రమణ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. పాలు, ఖర్జూరం రెండింటిలో కేలరీలు, పోషకాలు బరువు పెరగడానికి సహాయపడుతుంది. ఖర్జూరంలో విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది. చెప్పాలంటే చర్మానికి కూడా కొత్త కాంతినిస్తుంది. .

పాలతో ఎండు ఖర్జూరాలను తీసుకుంటుంటే రోగనిరోధక శక్తిని పెరిగి పవర్ బూస్టరులా పనిచేస్తుంది. రక్తం లోపాన్ని తొలగిస్తుంది. రక్తపోటును నియంత్రించే శక్తి ఖర్జూరాలనుకున్నాయి. దంతాలు, ఎముకలకు మేలు చేస్తాయి. కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

: తెలుగు ప్రేక్షకులకు సిద్ధార్థ్ కొత్త కాదు. 'బొమ్మరిల్లు', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ తెలుగులో చేశారు. ఇందులో ఆషికా రంగనాథ్ హీరోయిన్. తెలుగులో 'అమిగోస్', 'నా సామి రంగ' సినిమాలు చేశారు ఆవిడ. వీళ్ళిద్దరూ జంటగా నటించిన సినిమా 'మిస్ యు'. తెలుగు, తమిళ భాషల్లో డిసెంబర్ 13న విడుదలైంది. ఈ సినిమా ఎలా ఉంది? పాట్నాలో జరిగిన 'పుష్ప 2 ది రూల్' ట్రైలర్ వేడుక మీద సిద్ధార్థ్ చేసిన జేసీబీ కామెంట్స్ మీద అల్లు అర్జున్ ఫ్యాన్స్, తెలుగు ఆడియన్స్ కొందరు ఆగ్రహంగా అన్నారు. ఆ ఎఫెక్ట్ సినిమా మీద ఉంటుందా? అసలు సినిమా ఎలా ఉంది?

**కథ :**

దర్శకుడు కావాలని తిరిగే చెన్నై యువకుడు వాసు (సిద్ధార్థ్). ఓ యాక్సిడెంట్ జరుగుతుంది. వాసుకి ఇంటర్మీడియెట్ మెమరీ లాస్ ఏర్పడుతుంది. యాక్సిడెంట్ జరగడానికి ముందు రెండేళ్లు ఏమైందో మార్చిపోతాడు. అయితే అతని దగ్గర ఆ విషయాన్ని తల్లిదండ్రులు, స్నేహితులు దాచి పెడతారు. వాసు కూడా హ్యాపీగా తిరుగుతాడు.బెంగళూరు వెళ్ళిన వాసు అక్కడ సుబ్బలక్ష్మి (ఆశగా రంగనాథ్) చూసి ప్రేమలో పడతాడు. ఆ విషయం ఆమెకు చెబితే రిజెక్ట్ చేస్తుంది. ఇంట్లో విషయం చెప్పి సంబంధం మాట్లాడమని తల్లిని అడుగుతాడు. అయితే సుబ్బలక్ష్మితో పెళ్లి వద్దని తల్లితో పాటు స్నేహితులు చెబుతారు.వాసుకి యాక్సిడెంట్ కావడానికి ముందు సుబ్బలక్ష్మితో పరిచయం ఉందా? ఆమెతో ఎందుకు పెళ్లి వద్దని చెబుతున్నారు? మంత్రి చిన రాయుడు (శరత్ లోహితస్వ), ఆయన మనుషులు సుబ్బలక్ష్మిని ఎందుకు బెదిరిస్తున్నారు? చంపాలని చూస్తున్నారు? కోర్టులో ఉన్న కేసు ఏమిటి? అది తెలిసి సిద్ధార్థ్ ఏం చేశాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

విశ్లేషణ :

మనకు తెలిసిన క్యారెక్టర్లు, లాస్ట్ ఇయర్ తెలుగులో వచ్చిన ఒక బ్లాక్ బస్టర్ సినిమాలో మెయిన్ ట్విస్ట్ కలిపితే 'మిస్ యు'. అటు క్యారెక్టర్లు కొత్తగా లేక, ట్విస్ట్ కూడా గెస్ కొట్టేలా ఉండటంతో 'మిస్ యు' మొదటి నుంచి నీరసంగా, నిదానంగా సాగుతుంది. 'మిస్ యు' సినిమా ప్రారంభం బావుంది. కాస్త క్యూరియాసిటీ క్రియేట్ చేస్తుంది. కానీ అది ఎంతో సేపు ఉండదు. మినిస్టర్ హీరోకి ఎందుకు వార్నింగ్ ఇస్తున్నాడు? ఆ తర్వాత హీరో యాక్సిడెంట్ వంటివి నెక్స్ట్ ఏదో జరగబోతుందని హోప్ ఇస్తాయి. ఆ ఆశలు నీరు కారడానికి ఎంతో సమయం పట్టలేదు. దర్శకుడు ఎన్ రాజశేఖర్ వెంటనే ఫోకస్ షిఫ్ట్ చేశారు. 'మిస్ యు'ని ఓ సాదాసీదా కథ చేసేశారు. హీరో ఓ సిటీకి వెళ్లడం, అక్కడ ఒక అమ్మాయిని చూసి ప్రపోజ్ చేయడం వంటివి రెగ్యులర్ రొటీన్ సన్నివేశాలే. ట్విస్ట్ ఇంతకు ముందు మరో సినిమాలో చూడటడంతో పాటు గెస్ చేసేలా ఉండటంతో అసలు ఎగ్జైట్ చేయదు. సెకండాఫ్ ఏంటి? ఆ కేసు ఏమిటి? అనే హింట్స్ ముందు అర్థం అవుతాయి.




'మిస్ యు'లో మెయిన్ ప్రాబ్లమ్ హీరో హీరోయిన్ల క్యారెక్టరైజేషన్లు. కొంతలో కొంత హీరోయిన్ కాస్త భయస్తురాలని బస్ సీన్ (యూట్యూబ్‌లో స్నీక్ పీక్ విడుదల చేశారు) ద్వారా అర్థం అవుతుంది. కానీ, కొన్ని సన్నివేశాలు చూస్తే హీరో ఎందుకు అలా రియాక్ట్ అయ్యాడు? వేరొకరి కోసం హీరోయిన్‌ని అలా అంటాడా? అని సందేహం కలుగుతుంది. హీరో హీరోయిన్ల మధ్య ప్రేమ కథను కూడా సరిగా ఎస్టాబ్లిష్ చేయలేదు. ఆ ప్రేమను ప్రేక్షకులు ఫీలయ్యేలా చేయలేదు. కథలో చాలా ప్రశ్నలు వదిలేశారు. చివరలో చెప్పే జపనీస్ కోట్ బావుంది. కానీ, అందుకు తగ్గ కథ కథనాలు లేవు.హీరోకి ముందు నుంచి సామాజిక స్పృహ ఉన్నట్టు చూపిస్తే బావుండేది. దర్శక రచయితలు అటువంటిది చేయలేదు. దాంతో కోర్ ఎమోషన్ అనేది కనెక్ట్ కాదు. మధ్య మధ్యలో కరుణాకరన్, మిగతా ఆర్టిస్టులు వేసిన కొన్ని వన్ లైనర్స్ పేలాయి. నవ్వించాయి. కానీ, క్లైమాక్స్ తప్ప మిగతా ఎమోషనల్ సీన్లు సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది.

కథ, సన్నివేశాల్లో కంటెంట్ వీక్ అయినప్పటికీ... జిబ్రాన్ మ్యూజిక్ మాత్రం స్ట్రాంగ్ ఫీల్ ఇచ్చింది. పాటలు, నేపథ్య సంగీతం బావున్నాయి. అలాగే, సినిమాటోగ్రఫీ కూడా! మెజారిటీ సినిమా అంతా ఒక గేటెడ్ కమ్యూనిటీ, మరొక ఇంటిలో జరిగినా... ప్రేక్షకుల మనస్సులో అటువంటి ఆలోచన రాకుండా తీశారు. లైటింగ్ ప్యాటర్న్ బావుంది. ప్లజెంట్ ఫీల్ ఇచ్చింది. యాక్షన్ సీన్లు ఓకే.

నటుడిగా సిద్ధార్థ్ కు వంక పెట్టలేం. వాసు పాత్రకు వంద శాతం న్యాయం చేశారు. 'మిస్ యు'లో కంటే తెలుగు సినిమాల్లో ఆషికా రంగనాథ్ చాలా బావున్నారు. ఆమెను తెలుగు దర్శకులు అందంగా చూపించారు. క్లైమాక్స్ సీన్‌లో ఆమె నటన బావుంది. తెలుగు ప్రేక్షకులకు తెలిసిన జయప్రకాశ్, శరత్ లోహితస్వ (అఖండ ఫేమ్) అతిథి పాత్రల తరహాలో తళుక్కున మెరిశారు. మిగతా క్యారెక్టర్లలో రిజిస్టర్ అయ్యేవి తక్కువ. హీరో ఫ్రెండ్ రోల్ చేసిన వాళ్ళు ఓకే.

'మిస్ యు' క్లైమాక్స్‌లో హీరోయిన్‌తో హీరో ఓ మాట చెబుతాడు... తేడాలు చూడటం లేదని! ఆ క్యారెక్టర్ చూడకపోవచ్చు. కానీ, ప్రేక్షకులు తప్పకుండా కొత్త, పాత తేడాలు చూస్తారు. ఎమోషన్స్ ఎప్పుడూ ఒక్కటే. అందుకని, కథ కొత్తగా ఉందా? ట్విస్టులు కొత్తగా ఉన్నాయా? అని! ఆ కొత్తదనం లేనప్పుడు రిజెక్ట్ చేస్తారు. ఆ లిస్టులో 'మిస్ యు' చేరుతుంది, నో డౌట్!










**డిసెంబర్ 4, 2024న అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల పెళ్లి జరిగింది. ఆ వెడ్డింగ్ ఫోటోలు కొన్నిటిని కుటుంబ సభ్యులు కొంతమంది షేర్ చేశారు. అయితే... ఇప్పుడు కొత్తజంట స్వయంగా తమ పెళ్లి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అల్లరిగా, సందడిగా, సంతోషంగా ఆ పెళ్లి జరిగిందని ఫోటోలు చూస్తుంటే అర్థమవుతుంది. ఆ ఫోటోలను మీరు చూడండి.**





page 16_Layout 1 11-12-2024 07:22 Page 1





(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి
పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 15.12.2024 నుంచి 21.12.2024 వరకు

## మేష రాశి



అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ప్రారంభంలో భాగస్వామితో కలిసి కుటుంబ పరమైన ప్రయాణాలు ఇబ్బంది పడకుండా జాగ్రత్త వహిం చాలి. వ్యాపారపరమైన అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ అవసరము. వృత్తిపరమైన అంశాలు అనుకూలంగా ఉంటాయి దూర ప్రదేశాల్లో ఉండే వ్యక్తులతో మాట్లాడేటప్పుడు జగడములు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి దూర ప్రదేశాలలో ఉన్నత విద్యకొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు అధిక శ్రమ కొంతవరకు అనుకూలంగా ఉంటుంది నూతన బాధ్యతలు పెరుగుతాయి శ్రమ పెరుగుతుంది. విద్యార్థులు జ్ఞాపకశక్తిని పెంచుకోవాలి చదువు పై శ్రద్ధ అవసరం ఇతరులతో శత్రుత్వములు రాకుండా వ్యవహరించాలి. పుణ్యక్షేత్ర సందర్శన,నదీస్నానాలు

## వృషభరాశి



కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలోదూర ప్రదేశములలో ఉండే వ్యక్తుల సహకారంతో పనుల కోసం ప్రణాళికలు ఏర్పరచుకుంటారు. ఆస్తి చర్చలమీద,భూమికిసంబంధించినఅంశాల పట్ల శ్రద్ధ తీసుకుంటారు. మీఆరోగ్యవిషయంలో,రహస్యశత్రువులఅంశాలలో కొత్త ఘర్షణ ఉంటుంది. వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది ఉన్నతాధికారులు సహకరిస్తారు కొత్త బాధ్యతలు అప్పచెప్పారు తోబుట్టువులతో అభిప్రాయ బేధములు రాకుండా జాగ్రత్త తీసుకోవాలి ... గృహ సంబంధ అంశాల కొరకు వాహన మార్పుల కొరకు ఆలోచన చేస్తారు. సంబంధం లేని వ్యక్తుల జోక్యం దూర ప్రదేశాల్లో ఉండే వారి సలహాల వచ్చే ఆటంకాలు చికాకులు కలిగిస్తాయి. మానసిక ప్రశాంతత తగ్గినప్పటికీ పట్టుదలగా పనులను సాధించుకుంటారు. విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది

## మిధున రాశి



మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో మీ క్రింద పని చేసే వ్యక్తుల సహకారాన్ని కోరుకుంటారు సమయానికి వారు అందించడం వల్ల ముఖ్యమైన పనులు కొంతవరకుముందుకు సాగుతాయి సంఘాల్లో వ్యాపార రంగంలో అనుభవం ఉన్న నూతన వ్యక్తుల పరిచయాలు. చేస్తున్న పనుల పట్ల అసంతృప్తి ఆటంకాలు. దీర్ఘకాలిక పెట్టుబడుల విషయం లోనూ, ఇష్టమైన వ్యక్తులతో అభిప్రాయ బేధాలు, ఘర్షణలు రాకుండా జాగ్రత్త వహించాలి..వృత్తిపరమైన విషయాల్లో కొంత నిరాశక్తత, అధిక శ్రమ. తండ్రితో చర్చించి నెమ్మదిగా నిర్ణయాలు తీసుకోవడం కొంతవరకు మంచిది. ఉన్నత విద్య కోసం ప్రయత్నం చేసే విద్యార్థులకు అధిక శ్రమ. రావలసిన లాభాలు వాయిదా పడటం వల్ల చికాకులు.

## కర్కాటక రాశి



పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో శ్రమకు తగిన సన్మానాలు పొందుతారు. మీ శక్తి మీద మీకు నమ్మకం పెరుగుతుంది రోగ నిరోధక శక్తితో పాటు శత్రువులపై విజయం సాధిస్తారు. నూతన వృత్తులకు అవకాశాలు లభిస్తుంది. ఇతర సహకారంతో అనుకున్న పనులను పెద్ద శ్రమ లేకుండా సాధించుకుంటారు. సంఘములో గౌరవంకీర్తిప్రతిష్టలు నూతన పరిచయాలు, భాగస్వామికి గౌరవం. రుణాలు చెల్లిస్తారు ఆగిపోయిన పనులు ముందుకు పెడతాయి. ఉన్నత అధికారులతో, ప్రభుత్వ రంగంలో ఉండే వ్యక్తులతో నిదానంగా వ్యవహరించి పనులు ముందుకు తీసుకువెళ్లాలి. గౌరవం తగ్గకుండా చూసుకోండి. సంతానానికి సంబంధించిన అంశాలలో కొంతవరకు శుభవార్తలు వింటారు

## సింహ రాశి



మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారంప్రారంభంలో తల్లిదండ్రులతో కలిసి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు వారి సహాయ సహకారాలు ఆశిస్తారు వ్యక్తుల వల్ల అవమానములకు గురి కాకుండా మీ మాటలలో వీలైనంత జాగ్రత్తలు తీసుకోవాలి. అభిప్రాయ భేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి మీ దగ్గర తీసుకున్న రుణము ఇతరులు కొంతవరకు మీకు చెల్లిస్తారు. పోటీలలో అధిక శ్రమతో నెగ్గుతారు. పట్టుదలగా వ్యవహరించి మిత్రుల సహకారంతో,మీ నైపుణ్యమైన కమ్యూనికేషన్తో సాధించుకుంటా రు. సంతాన అభివృద్ధి పరంగా ముందుకు వెళుతుంది. దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో శ్రద్ధ అవసరం. విద్యార్థులకు ఉన్నత విద్య, మీ ఆధ్యాత్మిక విషయాలలో కొంత వరకు ముందుకు వెడతాయి. సంఘంలో గుర్తింపు గౌరవం నూతన పరిచయాలు ఏర్పడతాయి.

## కన్యా రాశి



ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో భాగస్వామి సంబంధ ఆత్మీయుల రాకపోకలు, సంతాన సంబంధం నూతన పెట్టుబడులు. కోర్టు వ్యవహారాల విషయంలో ఆలోచనలు గృహ సంబంధ ఆదాయాల మీద చర్చలు ఆలోచనలు భూ సంబంధ విషయాల గురించి పెట్టుబడుల గురించి, ముందుకు సాగుతాయి. .అధికముగా ఉంటాయి. తోబుట్టువులతో అభిప్రాయ బేధములురాకుండాజాగ్రత్తగావ్యవహరించాలి. ఇంతవరకు ఆగిన పనులు అవలీలగాముందుకుసాగుతాయి, ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరమురోగనిరోధకశక్తినిపెంచుకోవాలి, పాత రుణములను కొంతవరకు తీరుస్తారు. మోకాళ్లు కీళ్లకి సంబంధించిన ఆరోగ్య విషయంలో వైద్యుల సంప్రదింపులు ఖర్చులు ,బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి తొందరపాటు తనం పనికిరాదు

## తులారాశి



చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో. పట్టుదలగా అనుకున్నపనులు సాధిస్తారు. స్వతంత్రంగాఆలోచనలుచే ఇంతవరకుఆ గినపనులు అవలీలగాముందుకుసాగుతాయి,ఆరోగ్యవిషయంలోశ్రద్ధఅవసరమురోగనిరోధకశక్తినిపెంచుకోవాలి సంతానపరమైన విషయాలులలోసృజనాత్మకఅంశాలలోపెట్టుబడికిసంబంధించినఆలోచనలలో కొత్త నైపుణ్యాలను ప్రదర్శిస్తారువ్రాత నైపుణ్యాలుెపెరుగుతాయి, పాత రుణములను కొంతవరకు తీరుస్తారు. మోకాళ్లు కీళ్లకి సంబంధించిన ఆరోగ్య విషయంలో వైద్యుల సంప్రదింపులు ఖర్చులు ,బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి తొందరపాటు తనం పనికిరాదు స్తారు వృత్తిపరమైన అభివృద్ధి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయిధైర్య సాహసాలు పెరుగుతాయి. విద్యా వాహన గృహ సౌకర్యాలు అనుకూలంగా ఉంటాయి.

## వృశ్చిక రాశి



విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో. ఆరోగ్యపరమైన విషయాలలో వ్యక్తిగత శ్రద్ధ అవసరము. కుటుంబ సంబంధమైన ప్రయాణములు, భాగస్వామ్య వ్యవహారాలలో అపార్థాలు రాకుండా జాగ్రత్త వహించాలి. విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. కమ్యూనికేషన్ బాగుంటుంది. జ్ఞాపక శక్తిని పెంచుకునే విధంగా కృషి చేస్తారు. వ్రాత నై పుణ్యాలు బాగుంటాయి. కొత్త పెట్టుబడుల గురించి ఆలోచన చేస్తారు మానసిక ప్రశాంతత తక్కువగాఉంటుందిఉద్వేగాలను,కఠినమైనమాటలను కోపాన్నినియంత్రించుకోవాల. ఖర్చులు ఊహించిన దానికన్నా ఎక్కువగా ఉంటాయి. ఇంటిలోని పెద్దలతో అభిప్రాయబేధాలురాకుండాజాగ్రత్తగావ్యవహరించాలి. విద్యార్థులకువిద్యాపరమైనప్రయాణాలకుఅవకాశంఉంది. సంతానమునకుసంబంధించినఅభివృద్ధినిర్ణయాలుతీసుకునేటప్పుడుఆచితూచివ్యవహరించాలి

## ధనస్సు రాశి



మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలోఆధ్యాత్మిక పరమైన ఆలోచనలతో ప్రయాణాలకొరకు ఆలోచిస్తారు. మరిన్ని మంచి రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు ఉన్నత అధికారులు సలహా సంప్రదింపులతో కొంత కాలముగా ఆగి ఉన్న పనులను మొదలుపెడతారు. ఆత్మీయుల సహకారము తోడ్పడుతూ అనుకున్న పనులు సాధించుకుంటారు. నిర్ణయి సామర్థ్యం బాగుంటుంది పరాక్రమంపెరుగుతుంది. .బంధువుల్ని,ప్రియమైనవ్యక్తుల్నికలుస్తారు. విందువినోదలోపాల్గొంటారు. సంతానమునకుఅభివృద్ధి,ఆత్మీయులు సహకరిస్తారు సంతృప్తి పెరుగుతుంది. చమత్కారంగా మాట్లాడతారు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఉద్వేగములు అధికంగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. విద్యార్థులకుఅనుకూలంగాఉంటుంది,కానీవిద్య పట్ల శ్రద్ధ పెంచుకోవాలి.

## మకర రాశి



ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ట 1,2 పాదములు

వారం ప్రారంభంలో ఖర్చులు మాత్రమే కాకుండా ఆరోగ్య విషయంలో కూడా కొంత శ్రద్ధ తీసుకోవాలిలి నూతన శక్తితో మనసు ఉత్సాహంగా కొత్త నిర్ణయాలు కొరకు ఆలోచనలు చేస్తుంది. విందు వినోదాల్లో ఖర్చులు అధికము .శారీరక శ్రద్ధ,వ్యాయామ ప్రాణయమాలు చేస్తారు. .గౌరవము కీర్తి పెరుగుతుంది. సంఘంలోగుర్తింపు, కుటుంబంతో, మిత్రులతో కలిసి సమయాన్ని సద్వినియోగపరచుకుంటారు, వాగ్దానం నిలబెట్టు కోవడం కొంతవరకు కష్టం అవుతుంది. ధనవిషయంలో ఆటంకాలు. శక్తికిమించిన ఖర్చులు. కుటుంబంలో మీ ఆధిపత్యం పెరుగుతుంది. వృత్తిపరమైన అధిక శ్రమతో నిద్రలేమి ఇబ్బంది పెడుతుంది. తోబుట్టులతో అభిప్రాయబేధాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి.

## కుంభ రాశి



ధనిష్ట 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో కుటుంబ పరమైన విషయాల్లో, బంధువుల కొరకు ఖర్చులు చేస్తారు. మాట్లాడే మాటల వల్ల అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త పడాలి. కంటికి సంబంధించిన విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. గృహ, వాహన పరమైన లాభాలు..వృత్తిపరమైన అభివృద్ధి, సోదరిసహకారం, కమ్యూనికేషన్ బాగుంటుంది. వాహన సం బంధ అంశాలలో కొన్ని ఆటంకాలు. ప్రయాణం లాభిస్తాయి శిరోవేదన శారీరక శ్రమ నిద్రలేమి, కొంత ఇబ్బందిని కలిగిస్తాయి ఆరోగ్య పట్ల శ్రద్ధ పెంచడం మేలు. తల్లితం డ్రుల సహకారం నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ విషయాలలో ఇతరుల జోక్యం మీకు చిరాకును కలిగిస్తుంది. కుటుంబ స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి.

## మీనరాశి



పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంగురువుల ఆశీస్సులు లభిస్తాయి ఆకస్మిక వైరాగ్యం ప్రశాంతత తగ్గిస్తుంది. సంతానం వృద్ధి పరంగా ముందుకు సాగుతారు. ఇష్టమైన కార్యక్రమాల్ని నిర్వహిస్తారు, గవర్నమెంట్ ఉద్యోగులతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలిమీ ఆలోచన విధానం బాగుంటుంది నిర్ణయ సామర్థ్యం పెరుగుతుంది ఉద్వేగాలకు లోనై కుటుంబ సంబంధమైన ముఖ్యమైన కార్యక్రమాల లో ఇబ్బందులకు గురవుతారు. ఆ విషయంలో జాగ్రత్త అవసరము. చివరికి వాటన్నిటిని అధిగమిస్తూ కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొంటారు ఆరోగ్య విషయంలో, ముఖ్యంగా సంతానము యొక్కకంటిఆరోగ్యశ్రద్ధఅవసరము, .కుటుంబం లోవాతావరణంఅనుకూలంగాఉంటుంది. నూతన నిర్మాణాల కొరకు ఆలోచన అధికం చేస్తారు.